




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 207 | కర్నూలు | బుధవారం ఆగస్టు 27 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# మారుతున్న కాలానుగుణంగా బ్యాంకర్లు మారాలి

### రైతులు,ప్రజలకు రుణాల విషయంలో తీరు మార్చుకోవాలి
### ప్రజలను నియంత్రించేలా బ్యాక్ పాలసీలు ఉండరాదు
### స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీట్‌లో సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్ట్26(శ్రీచక్ర):: రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకుల నిర్ణయాలు ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లు తమ తీరు మార్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చిందని. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని.. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని తెలిపారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిఉందని చెప్పారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశమైంది. 231 ఎస్ఎల్‌బీసీలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకుల సహకారంపై చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశం పైనా చర్చించారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాల్సి ఉంది. కేంద్రం.. జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చింది. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజలను నియంత్రించ కూడదన్నారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాల్ విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి భారత్ బలమైన ఆర్థికవ్యవస్థగా తయారవుతుంది. ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కాదు. పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల కోసమే ఆలోచిస్తా. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా



బ్యాంకులు, ఆర్థికసంస్థలు పని చేయాలని చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలు, రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలపై అధికారులతో చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చలు జరిపారు. ఎస్ఎల్ బీసీ సమావేశాలు.. రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలని సూచించారు. రోటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, ఇండికేటర్లు కూడా రోటీన్‌గా మారుతున్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని అధికారులకు సూచించారు. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుందన్నారు. ఈ క్రమంలోనే ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరని, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావని వ్యాఖ్యానించారు. పేదలు- ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి తాను ఆలోచన చేస్తున్నట్లు- తెలిపారు. ఓ దశలో సంపద సృష్టి కోసం, పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగానన్నారు. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థిక




సంస్థలు సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. సిఎస్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

### తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం
### వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు
### గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ

గాంధీనగర్,ఆగస్ట్26 : భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీసుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో పాల్గొన్నారు. భారత్ స్వాలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తొషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔఠ బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది.



# బంగాళాఖాతంలో బలపడనున్న అల్పపీడనం

### తెలుగు రాష్ట్రాలకు వర్ష హెచ్చరికలు



అమరావతి,ఆగస్ట్26(శ్రీచక్ర):: వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాల వెంబడి అల్పపీడనం ఏర్పడిందని.. ఇది రాబోయే రెండు రోజుల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదిలి మరింత బలపడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు (ఐ।శా శ) కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు. మరోవైపు.. తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు- భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసరాల్లో ఒడిశా వెస్ట్ బెంగాల్ తీరాలకు సమీపంలో ఉపరితల ఆవర్తనం కొనసాగిందని.. దీని ప్రభావంతో మంగళవారం ఉదయం అదే ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల చక్రవాత ఆవర్తనం సగటు- సముద్ర మట్టం నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తువరకు కొనసాగుతూ.. ఎత్తు పెరిగే కొద్ది నైరుతి దిక్కుకు వాలి ఉందని తెలిపారు. ఈ అల్పపీడనం రాగల రెండు రోజుల్లో వాయువ్యదిశలో కదిలి మరింత బలపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రుతుపవన ద్రోణి ఈరోజు గంగానగర్, శిరసా, ఆగ్రా, బండ, సిద్ధి, సంబల్పూర్, వాయువ్య ఉన్న అల్పపీడన ప్రాంతం కేంద్రం,తూర్పు, మధ్య బంగాళాఖాతం వరకు సగటు- సముద్రం మట్టం నుంచి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపారు. రేపు(బుధవారం), ఎల్లుండి(గురువారం) రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

# హత్య చేసిన కేసులో రౌడీ షీటర్ బోయ తోట శివకి జీవిత ఖైదు శిక్ష

### తీర్పు వెలువరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి

కర్నూలు, ఆగస్టు 26 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఓర్వకల్లు పోలీసు స్టేషన్ పరిధిలో నన్నూరు గ్రామం నివాసి రౌడీ షీటర్ బోయ తోట శివ, అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవరు అజంఖాన్ సలాంబాష పైన దౌర్జన్యం చేయడంతో అతను తనకు ఎదురు చెప్పినాడనే కోపంతో, రౌడీ షీటర్ బోయ తోట శివ 19.11.2017వ తేదిన సాయంత్రం సుమారు 7.30 గంటలకు జామియా మసీదు వద్ద టీ హోటల్ లో ఉన్న అజంఖాన్ సలాంబాష పైన కత్తితో దాడి చేసి , దారుణంగా పొడిచి హత్య చేశారు. హతుడు అజంఖాన్ సలాం బాష అన్న అజం ఖాన్ శాలి భాష ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి యస్.ఐ. గా ఉన్న ప్రస్తుత కర్నూల్ రూరల్ సీఐగారైన యం.చంద్ర బాబు నాయుడు కేసు నమోదు చేయడం జరిగినది. అప్పటి ఇన్స్పెక్టర్లు ఎ .శ్రీనివాసులు, సి .మహేశ్వర రెడ్డి మరియు పి .నాగరాజు యాదవ్ లు కేసు విచారణ చేసి సదరు రౌడీ షీటర్ బోయ తోట శివ పైన చార్జ్ షీట్ వేయడం జరిగినది. కర్నూలు జిల్లా ప్రధాన న్యాయస్థానం యందు సాక్షులు విచారణ జరిగిన పిదప జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి ముద్దాయి బోయతోట శివపై నేరం ఋజువు కావడంతో సదరు ముద్దాయికి జీవితఖైదు శిక్ష మరియు రూ. 5 వేల జరిమానా విధించడం జరిగినది. పబ్లిక్ ప్రాసిక్యూటర్: పి.వెంకటరామిరెడ్డి ప్రాసిక్యూషన్ తరుపున వాదించడం జరిగినది. శిక్ష పడటంలో కీలకంగా వ్యవహరించిన కర్నూలు డిస్పీ జె.బాబుప్రసాద్, కర్నూలు రూరల్ సి.ఐ.



ఎం .చంద్రబాబు నాయుడు, ఓర్వకల్లు యస్.ఐ. యు .సునీల్ కుమార్ మరియు సాక్షులను కోర్టు యందు హాజరు పరిచిన పీసీ 3196 ఐ.మద్దిలేటి, ఎచ్సీ 1770 వి .నాగరాజు మరియు ఎచ్సీ 2715 వై .శివ ప్రసాద్ రెడ్డి లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

# స్థానిక ఎన్నికలపై కసరత్తు

### ఓటర్ల జాబితా విడుదలకు ఇసి నోటిఫికేషన్
### 28లోపు ముసాయిదా జాబితా ప్రకటన

హైదరాబాద్,ఆగస్ట్26 : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో




ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మద్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ- జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
బుధవారం ఆగస్టు 27 2025

# సంపాదకీయం

## ప్రకృతి ప్రేమే...వినాయక పూజ !

భారతీయ సాంప్రదాయాలు, పండగలు అన్నీకూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువులో వేయడం వెనక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి. ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయో గిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది. ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి.

# ప్రజా సేవలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవాలి**
**ఫైళ్లను ఆలస్యం చేయకుండా క్లియర్ చేయాలి**
**నూతన కార్యాలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**
**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



కర్నూలు, ఆగస్టు 26 (శ్రీచక్ర): మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సేవలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పనిచేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ నగరపాలక కార్యాలయంలోని పలు విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విభాగం సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే వారిలో అసంతృప్తి పెరుగుతుందన్నారు. కాబట్టి ఏ ఫైలు కూడా వాయిదా వేయకుండా, వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను సీరియస్‌గా పరిగణించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఫైళ్ల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ప్రతి ఉద్యోగి సమయపాలన తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. అనంతరం కమిషనర్ నిర్మాణంలో ఉన్న నూతన మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించారు. పనుల పురోగతి గురించి అధికారులను ఆరా తీశారు. ఈ కొత్త కార్యాలయం పూర్తయితే ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం లభిస్తుందని, కాబట్టి పనులు నాణ్యతతో కూడినవిగా, వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా ప్రతి దశలో పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. అలాగే అక్కడ వెంటనే స్వచ్ఛత పనులను చేపట్టాలని, మున్సిపల్ కార్యాలయ పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణకు ప్రభావితులు సహకరించాలి

**ఆస్తి కోల్పోయే యజమానులతో సమావేశం**
**జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య**





కర్నూలు, ఆగస్టు 26 (శ్రీచక్ర): నగర పరిధిలో శ్రీ దామోదరం సంజీవయ్య కూడలి నుండి కెవిఆర్ గార్డెన్స్ వరకు రహదారి విస్తరణలో ప్రభావితమయ్యే ఆస్తి యజమానులు నగరాభివృద్ధికి సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య పిలుపునిచ్చారు. మంగళవారం చెక్‌పోస్ట్ సమీపంలోని దేవి ఫంక్షన్ హాల్లో 82 మంది ప్రభావిత ఆస్తి యజమానులతో జెసి, కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. నగరానికి భవిష్యత్ రవాణా సౌకర్యాలు మెరుగుపడటానికి రహదారి విస్తరణ అత్యవసరమని, త్వరితగతిన పనులు ప్రారంభించాలని ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఎవరూ నష్టపోకుండా, ఆస్తులు కోల్పోతున్న వారికి టిడిఆర్ బాండ్ల రూపంలో, భవనాలకు నగదు రూపంలో తగిన పరిహారం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కొందరికి బాండ్లు అందజేశామని, త్వరలో మిగిలిన వారికి కూడా ఇస్తామన్నారు. మెరుగైన రవాణాకు, ట్రాఫిక్ నియంత్రణకు నగరాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ మాట్లాడుతూ.. ప్రభావితుల్లో ఇప్పటికే ముగ్గురు బాధితులకు టిడిఆర్ బాండ్లు అందజేశామని, మరో 47 మందికి త్వరలో పంపిణీ చేసే ప్రక్రియ జరుగుతుందన్నారు. ఒకేసారి ప్రభావితులందరూ సహకరిస్తే పరిహారం పంపిణీ త్వరగా పూర్తి చేసి, పనులను త్వరగా ప్రారంభించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిసిపి వెంకట రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.


# మదర్ తెరిసా సేవలు మరువలేనివి
# మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు, ఆగస్టు 26(శ్రీచక్ర): ఎక్కడో పుట్టి భారతదేశానికి వచ్చి దేశ ప్రజలకు మదర్ తెరిసా చేసినటువంటి సేవలు చిరాస్మరణీయమని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మంగళవారం మదర్ తెరిసా 116వ జయంతిని పురస్కరించుకొని ఈరోజు స్థానిక ప్రకాష్ నగర్ లో ఉన్న మదర్ తెరిసా విగ్రహానికి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా పుట్టినరోజును పురస్కరించుకొని ఏర్పాటు చేసిన బర్త్ డే కేకును రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడో విదేశాల్లో పుట్టి మన దేశానికి వచ్చి పేద ప్రజలకు మదర్ తెరిసా చేసిన సేవలు అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ప్రతి ఒక్కరూ మదర్ తెరిసాను స్ఫూర్తిగా తీసుకొని, ఇతరులకు సహాయం చేసి మానవత్వాన్ని చాటుకోవాలని సూచించారు. మదర్ తెరిసా స్ఫూర్తితో గత 20 సంవత్సరాలుగా అభయగిరిలో ఉన్న హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం కొరకు సేవలు చేస్తుండడం అభినందనీయమన్నారు. అభయగిరిలో సేవా కార్యక్రమాలు నిమిత్తం తమవంతుగా సహాయ సహకారాలు అందజేస్తున్నట్టు టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ శ్రీ లక్ష్మీ విద్యా సంస్థల డైరెక్టర్ దీక్షిత్, సురేంద్ర, డాన్సర్ రామకృష్ణ, అభయగిరి నిర్వహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కి ప్రత్యేక కృషి చేస్తున్నా

**6.74 కోట్ల రూపాయల విలువైన (128 స్లైస్) సిటీ స్కాన్ ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి వర్యులు టి.జి.భరత్**



కర్నూలు, ఆగస్టు 26 (శ్రీచక్ర): ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అన్ని కార్పొరేట్ సౌకర్యాలు కల్పించేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి. భరత్ పేర్కొన్నారు. మంగళవారం సాయంకాలం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో 6.74 కోట్ల రూపాయల విలువగల 128 స్లైస్ డబుల్ సిటీ స్కానింగ్ మిషన్ ను పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ మొదటినుంచి నా ధ్యేయం నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి అని తెలుపుతూ ఉంటాను. అందులో భాగంగా కర్నూలు సర్వజన ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయికి తీసుకుని వెళ్లే దానికి అన్ని విధాల కృషి చేస్తున్నానని తెలియజేశారు. ఇప్పుడు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా 6.74 కోట్ల రూపాయల విలువైన 128 స్లైస్ డబల్ సి టి స్కాన్ ను ఏర్పాటు చేయించడం జరిగిందని,ఇటువంటి సేవలు కేవలం హైదరాబాదు, బొంబాయి వంటి మహా నగరాలలోనే అందుబాటులో ఉందని తెలిపారు. లక్షల సంఖ్యలో వైద్యం కోసం వచ్చే ఆసుపత్రులను నడపడం అంత సులభం కాదని ఇక్కడ ఉన్న డాక్టర్లు, సిబ్బంది బాగా కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సౌకర్యాలు కల్పించడంలోనూ, భవనాలు నిర్మించడంలోనూ, క్రొత్త పరికరాలు తీసుకుని రావడంలోనూ నేను ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటానని మంత్రి తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధిపై అధికారులతో ఎల్లప్పుడూ చర్చలు సాగిస్తూ ఉంటానని తెలియజేశారు. రాష్ట్రమంతటా ప్రభుత్వ ఆసుపత్రులకు ఆక్సిజన్ సరఫరా 38 రూపాయలు క్యూబిక్ మీటర్ చొప్పున సరఫరా చేస్తున్నారని అదే విధంగా కర్నూలు జనరల్ ఆసుపత్రికి కూడా సరఫరా చేస్తున్నారని ఈ విషయంపై నేను ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. నా సొంత ఆసుపత్రికి కేవలం 12 రూపాయలు చొప్పున ఆక్సిజన్ సరఫరా జరుగుతున్నదని తెలిపారు. కావున వెంటనే కాంట్రాక్ట్ రద్దు చేయటము లేదా సరఫరా ధరను తగ్గించడం జరిగే లాగా ప్రభుత్వ ధనము పొదుపు చేసేలాగా కృషి చేస్తున్నామని తెలిపారు. కోట్ల రూపాయల ధనము అధికంగా చెల్లించడం మంచిది కాదని తెలిపారు. ప్రజల కొరకు ఇంత మంచి ఉపకరణాన్ని అందించిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ. ఈ సిటీ స్కానింగ్ వలన మన రాష్ట్రంలోని ఏడు జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇతర సీటి స్కానింగ్ లలో రోగి దాదాపు అరగంట సమయం వెచ్చించే అవసరం ఉంటుందని కానీ దీని ద్వారా కేవలం ఐదు నిమిషాలలో మంచి క్వాలిటీతో పరీక్ష పూర్తవుతుందని తెలియజేశారు. దక్షిణ భారతదేశంలోనే మొదటగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఈ స్కానింగ్ ను అందించిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డీజీఎం శ్రీనివాసమూర్తి,పి. ఆర్.ఓ శ్రీకాంత్ ఈ స్కానింగ్ మిషన్ యొక్క విశిష్టతలను తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డీజీఎం శ్రీనివాస్ మూర్తి, పి.ఆర్.ఓ శ్రీకాంత్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




# డెంగు వ్యాధితో బాలిక మృతి..



వెల్దుర్తి ఆగస్టు 26 (శ్రీ చక్ర) : మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణానికి చెందిన టి కృష్ణ కుమార్తె మోక్షిత డెంగు లక్షణాలతో మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. తల్లిదండ్రులు తెలిపిన వివరాల మీదకు ఇలా ఉన్నాయి. గత కొద్ది రోజుల క్రిందట వెల్దుర్తి ప్రభుత్వ వైద్యశాల నందు వైద్య సేవలు అందించగా వెల్దుర్తి డాక్టర్లు డెంగు లక్షణాలు ఉన్నాయని తేల్చి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది. కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో మోక్షిత నాలుగు ఐదు రోజుల నుండి వైద్య సేవలు అందించడం జరిగింది. డెంగు లక్షణాలు ఎక్కువగా ఉండడంతో కోలుకోలేక మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. ఆ కుటుంబంలో ఒకే ఒక కూతురు కూడా లేకపోవడంతో కుటుంబమంతా శోకసముద్రంలో మునిగారు. డెంగు లక్షణాలతో మృతి చెందిన మోక్షిత తల్లిదండ్రులను కర్నూల్ డి ఎం హెచ్ ఓ పరామర్శించారు. వీరి వెంట డిపిఓ, ఆర్డిఓ, తాసిల్దార్ ఉన్నారు.

# జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీలు ప్రారంభం





కర్నూలు స్పోర్ట్స్, ఆగష్టు 26 (శ్రీచక్ర) :జిల్లా స్థాయి ఫెన్సింగ్ క్యాడెట్ (అండర్ 17) చాంపియన్షిప్ పోటీలను డాక్టర్ శంఖర్ శర్మ ప్రారంభించారు. నగరంలోని అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా డాక్టర్ శంకర్ శర్మ పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఫెన్సింగ్ గేమ్ ఎంతో ప్రాచీనమైనదని రాజుల కాలం నుంచి ఉందని భారత దేశంలో 1997లో ఫిన్సింగ్ గేమ్ అధికారికంగా గుర్తింపు పొందిదని ఆయన తెలిపారు. ఈ గేమ్ లో శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులకు ఏకాగ్రత ఎక్కువగా ఉండాలని సూచించారు. ఫిన్సింగ్ గేమ్ క్రీడాకారుల వ్యక్తిగత ప్రతిభ పై ఆధారపడి ఉంటుందన్నారు. జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవుతారన్నారు. ఈ నెల 30న భీమవరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు విజయం సాధించాలని డాక్టర్. శంకర్ శర్మ కోరారు. జిల్లా స్థాయి పోటీల్లో బాలుర విభాగంలో నిఖిలష్, షేక్ షారూక్, కుందన్ గౌడ్, విజయుడు, హుస్సేన్, రవీంద్ర నాయక్, షణ్ముక, మోక్షజ్ఞ, నాగ కార్తికేయ రెడ్డి, రఫీ, నాగలక్ష్మి, చరణ్జిత్, నిహంత్ విజేతలుగా నిలిచారు. బాలికల విభాగంలో అరోణ క్లాతరిన్, కావ్య శ్రీ, సానియు, అక్షర, చిన్మయి షరియ,అశ్రితరెడ్డి, జీవన శ్రీ, దీక్షిత, సాత్విక, మేఘన, శ్రీ వైష్ణవి, కావ్య విజేతలగానిలిచారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్‌సీఐ. నాగశేఖర్,కర్నూలు ఫిన్సింగ్ కోచ్ మహేష్, నంద్యాల కోచ్ లక్ష్మీ నారాయణ, మణికంఠ, కాలి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల విస్తరణ పనులు త్వరలో ప్రారంభం

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**


**ఆస్తి ప్రభావిత యజమానులకు పరిహారం త్వరగా అందించాలి**





కర్నూలు, ఆగష్టు 26(శ్రీచక్ర): నగరంలోని రహదారి విస్తరణ పనులను త్వరలో ప్రారంభించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఉస్మానియా కళాశాల వద్ద విస్తరణ పనులు చేపట్టాల్సిన రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కిడ్స్ వరల్డ్ కూడలి నుంచి బుధవారపేట బ్రిడ్జి వరకు మాస్టర్ ప్లాన్ (ఆర్డీపి–2) ప్రకారం రహదారి విస్తరణ చేపట్టాల్సి ఉందన్నారు. ఇందుకోసం ఆస్తి ప్రభావిత యజమానులకు పరిహారం త్వరలో అందిస్తామని, మొత్తం 740 మీటర్ల పొడవున పనులు జరుగుతాయని, దాదాపు 183 యజమానుల ఆస్తులు ప్రభావితమవుతాయి. నగరాభివృద్ధి కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, పరిహారం వీలైనంత త్వరగా అందిస్తామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మధుగోపాల్, ఎం. అష్రఫక్ తదితరులు పాల్గొన్నారు.

## కడప పెద్ద దర్గాను దర్శించుకున్న ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్



కడప, ఆగష్టు 26(శ్రీచక్ర): కడప లో అత్యంత ప్రసిద్ధి చెందిన పెద్ద దర్గాను సోమవారం రాత్రి సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ మరియు ప్రముఖ న్యాయవాది డా. కొప్పుల విజయ్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. పెద్ద దర్గా నిర్వాహకులు, మత పెద్దలు దగ్గర ఉండి దర్గా యొక్క ప్రాముఖ్యత, విశిష్టతల గురించి వివరించారు. ప్రత్యేక ఉత్సవాలను పురస్కరించుకొని కొప్పుల విజయ్ కుమార్ సోమవారం రాత్రి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ కులమతాలకతీతంగా రాష్ట్ర ప్రజలంతా సుఖ, శాంతులతో ఉండాలని ప్రార్థించానని తెలిపారు. ప్రజల మధ్య సోదరభావాన్ని, సఖ్యతను పెంపొందించడంలో ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మానవ సేవే మాధవ సేవ అనే రీతిగా దర్గాలో పేదల కోసం చేపట్టే ఉచిత వైద్యసేవలు, ఉచిత భోజన వసతి, సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొప్పుల విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు కొప్పుల కీర్తి, కొప్పుల మనోజ్ కుమార్, బి. రెడ్డి రేఖ, బి. రెడ్డి రాధ, ఆర్యన్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారావు మృతి పట్ల సంతాపం తెలిపిన ఏపీఎస్డీసీఎల్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



డోన్, ఆగష్టు 26(శ్రీచక్ర): బేతంచేర్ల మండలం, సిమెంట్ నగర్ లో బండారు సుబ్బారావు మృతి చెందడంతో మంగళ వారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి భౌతిక కాయాన్నికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఈనెల 28వ తేదీన మెగా డీఎస్సీ అభ్యర్థులకు సర్టిఫికెట్ ల వెరిఫికేషన్

**సర్టిఫికేట్ వెరిఫికేషన్ సజావుగా జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, ఆగష్టు 26 (శ్రీచక్ర): ఈనెల 28వ తేదీన మెగా డీఎస్సీ అభ్యర్థులకు సర్టిఫికెట్ ల వెరిఫికేషన్ సజావుగా జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ పరిశీలనపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీఎస్సీ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ జిల్లాలో మూడు కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. 2645 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు. రాయలసీమ యూనివర్సిటీ, శ్రీనివాస బీఎడ్ కాలేజీ, రాఘవేంద్ర బీఎడ్ కాలేజీ లలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతోందన్నారు. అందుకు గాను పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.. రాయలసీమ యూనివర్సిటీకి స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస బి.ఎడ్ కాలేజీకి హౌసింగ్ పిడి చిరంజీవి, రాఘవేంద్ర బి.ఎడ్ కాలేజ్ కి పీఏ టు స్పెషల్ కలెక్టర్ కొండయ్యలను ఇన్చార్జి లుగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. రాయలసీమ యూనివర్సిటీలో 8 బ్లాక్ లలో వెరిఫికేషన్ జరుగుతున్నందున ఒక్కొక్క బ్లాక్ కు ఒక్కొక్క అధికారిని ఇన్చార్జిగా నియమించాలని కలెక్టర్ డీఆర్వో ను ఆదేశించారు .. ఇప్పటికే రెవెన్యూ సిబ్బందిని కొంతమందిని నియమించడం జరిగిందన్నారు. మూడు కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.. అదే విధంగా అభ్యర్థులు సులభంగా కేంద్రాలకు వెళ్లే విధంగా మార్గదర్శనం చేస్తూ సైనేజ్ బోర్డు లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఇఓ ను ఆదేశించారు.. ప్రతి కేంద్రంలో నెట్ కనెక్షన్ కు ఏమాత్రం ఇబ్బంది లేకుండా పకడ్బందీ గా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు. అదే విధంగా ప్రతి కేంద్రంలో టాయిలెట్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.దివ్యాంగ అభ్యర్థులకు శుక్రవారం నాడు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సదరం సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. అదే విధంగా బస్టాండ్ లో, నంద్యాల చెక్పోస్ట్ దగ్గర అభ్యర్థులకు కేంద్రాలకు వెళ్లే విధంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డీఈవో శామ్యూల్ పాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్, కలెక్టర్ రంజిత్ బాషా





కర్నూలు, ఆగష్టు 26 (శ్రీచక్ర): రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేశారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రాభివృద్ధి తో పాటు ప్రజలందరి జీవితాల్లో శాంతి, ఐశ్వర్యం, ఆనందం నిండాలని కోరుకుంటున్నానన్నారు. గణనాథుడి దయతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలన్నారు.. పర్యావరణహిత గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి, పండుగను సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలని మంత్రి ఆకాక్షించారు. జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. గణనాథుని కృపతో జిల్లా అభివృద్ధితో పాటు ప్రజలంతా సంతోషంగా ఉండాలని, వినాయకుడి ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలని, చేపట్టే ప్రతి పనిలో విజయం చేకూరాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మట్టి వినాయకుని విగ్రహాలతో పూజలు జరుపుకుని, సంతోషంతో పండుగ చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

## జర్నలిస్టుల స్థలాల రక్షణ, మౌలిక వసతుల కల్పనపై కలెక్టర్, ఎంపీకి ఏపీజేఎఫ్ నేతల విజ్ఞప్తి







కర్నూలు, ఆగస్టు 26(శ్రీచక్ర): జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం (ఏపీజీఎఫ్) నేతలు కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషాను కలసి పలు డిమాండ్లను వినిపించారు. ఈ సందర్భంగా జగన్నాథగట్టు ప్రాంతంలో ఉన్న జర్నలిస్టుల సొసైటీ స్థలాలను అధికారికంగా జర్నలిస్టు సొసైటీ పేరుతో ఆన్లైన్లో నమోదు చేసి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు కేటాయించిన ఈ స్థలాలు ప్రభుత్వ రికార్డులలో ప్రభుత్వ భూమిగా నమోదు అయ్యాయని, ఎటువంటి అవకతవకలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారికంగా జర్నలిస్టు సొసైటీ పేరుతో ఆన్లైన్లో నమోదు చేసి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏపీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి కుమార్ నాయుడు మాట్లాడుతూ మీడియా రంగంలో ఎన్నో ఏళ్లుగా కష్టాలు ఎదుర్కొంటూ ప్రజాసేవ అందిస్తున్న జర్నలిస్టుల భవిష్యత్తు భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. జగన్నాథగట్టు సొసైటీ స్థలాలకు రోడ్లు, విద్యుత్ దీపాలు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు లేకపోవడంతో జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని వారు వివరించారు. అలాగే కలెక్టర్ పి. రంజిత్ బాషా వినతిపత్రాన్ని పరిశీలించి సానుకూలంగా స్పందించారు. జగన్నాథగట్టు జర్నలిస్టు సొసైటీ స్థలాల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, సంబంధిత విషయాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్కు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శి తో పాటు ఏపీజేఎఫ్ రాష్ట్ర నేతలు హరినాథ్ రెడ్డి, మధు సుధాకర్, స్యామ్యూల్, జిల్లా నాయకులు ఊరుకుందు, రాఘవేంద్ర, సుధాకర్, మురళి మరియు ఇతరులు కలసి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును కలసి వినతిపత్రం సమర్పించారు. ఎంపీ నిధుల ద్వారా జర్నలిస్టుల కాలనీ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని వారు కోరారు. ముఖ్యంగా లింక్ రోడ్డు, వీధి దీపాలు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ వంటి సదుపాయాలు లేకపోవడంతో నిర్మాణాలు చేపట్టడానికి ఇబ్బంది గా ఉందని, వీటిని ఏర్పాటు చేస్తే కాలనీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని తెలియజేశారు.ఎంపీ బస్తిపాటి నాగరాజు జర్నలిస్టుల డిమాండ్లను ఓర్పుతో విన్నారు. జర్నలిస్టులు సామాజికంగా కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేస్తూ, వారి సమస్యలను తన వంతుగా పరిష్కరించడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. పార్లమెంట్లో కూడా ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని, జర్నలిస్టుల కాలనీ అభివృద్ధి కోసం ఎంపీ నిధుల నుండి సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు ఏపీజేఎఫ్ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీజేఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రాణాలపై ముప్పు ఉన్నా ప్రజల కోసం సేవలు అందిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని కోరారు. జర్నలిస్టుల స్థలాల రక్షణ, కాలనీ అభివృద్ధి వంటి అంశాలు వెంటనే పరిష్కరించబడితే మీడియా వర్గాలు మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో నిమగ్నం అవుతాయని స్పష్టం చేశారు. జర్నలిస్టుల కాలనీకి రోడ్లు, విద్యుత్, తాగునీరు, వీధి దీపాలు వంటి సౌకర్యాల కోసం ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా పరిపాలనను ఆదేశించినట్లు ఏపీజేఎఫ్ నేతలు తెలిపారు. ఏపీజేఎఫ్ నేతలు మాట్లాడుతూ, కలెక్టర్ మరియు ఎంపీ ఇద్దరూ సానుకూలంగా స్పందించడం జర్నలిస్టు వర్గాలకు ఎంతో ధైర్యం కలిగించిందని తెలిపారు. జర్నలిస్టుల కాలనీ అభివృద్ధి త్వరలోనే వేగవంతం అవుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలని ఆకాంక్ష**

**వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి**

**అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, ఆగష్టు 26(శ్రీచక్ర): నేడు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, మరియు మీడియా మిత్రులకు, వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవాంఛనీయ ఘటనలకు, అపశృతులకు తావులేకుండా ఇతరులకు అసౌకర్యం కల్గకుండా జరుపుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న వినాయక మండప నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుండి అనుమతులు పొంది ఉండాలని వారి సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్లు, మైకులు ఆపి వేసే విధంగా విగ్రహా ఉత్సవ కమిటి నిర్వాహకులు చూసుకోవాలన్నారు. విగ్రహాల వద్ద తాత్కలిక సిసి కెమెరాలు గాని, ముఖ్యంగా రాత్రి వేళల్లో విగ్రహాల వద్ద ఒకరిని కాపాలా, పర్యవేక్షించుకునే బాధ్యత విగ్రహా ఉత్సవ కమిటి నిర్వహకులదేనని, ఎమైనా సంఘటనలు తలెత్తితే వెంటనే సంబంధిత స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఈ సంధర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ తెలిపారు. మత సామరస్యానికి కర్నూలు జిల్లా ప్రతీక అని, కుల, మత విభేదాలు లేకుండా ప్రజలందరూ సోదర భావంతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకునేందుకు గణేష్ మహోత్సవ కేంద్ర సమితి కమిటి సభ్యులు, నిర్వాహాకులు, మేధావులు, మత పెద్దలు, రాజకీయ పార్టీలు, యువత, మీడియా తమ వంతు సహాయ సహాకారాలు అందించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**మండపాల వద్ద స్వచ్ఛతకు సహకరించాలి**

**ఉత్సవ కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**

కర్నూలు, ఆగష్టు 26(శ్రీచక్ర): వచ్చే నెల 4న జరగనున్న గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. గతేడాది నిమజ్జనం రోజున చోటుచేసుకున్న లోపాలు పునరావృతం కాకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు.. లైటింగ్, క్రేన్లకు అదనపు డ్రైవర్లు, అందుబాటులో మెకానిక్లు, చెక్పోస్ట్ నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు మైక్ సిస్టమ్, మూడు షిఫ్టులుగా పారిశుద్ధ్య సిబ్బంది నియామకం వంటి అంశాలను కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ.. "ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిమజ్జనం జరగడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తాం. అందరి సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. అదేవిధంగా నగరంలోని గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినప్పుడు స్వచ్ఛతకు సహకరించాలని, వ్యర్థాలను ఒకచోట చేర్చి మున్సిపల్ సిబ్బందికి అందించేలా నిర్వాహకులు చొరవ చూపాలని కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గంగాధర్, ఏఈ వైష్ణవి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు మంజుర్ బాష, వాజిద్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వేణుగోపాల్, గోరంట్ల రమణ, రంగస్వామి, గిరిరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



## మట్టి వినాయకులను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి -మఠం పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు



మంత్రాలయం , ఆగస్టు 26, (శ్రీచక్ర) : మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మంత్రాలయం లోని అంజనేయస్వామి దేవాలయం దగ్గర రాఘవేంద్ర గౌడ్ ఏర్పాటు చేసిన ఉచిత మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ముందుగా అంజనేయస్వామి ని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వంటి స్థానంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ తమ వంతు కృషి చేయాలన్నారు. అనంతరం భక్తులకు , గ్రామస్తులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రఘు మఠం మీడియా ఇన్చార్జి శ్రీ నిధి , అంజనేయస్వామి పూజరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న యూరియా పట్టివేత



మంత్రాలయం ,ఆగస్టు 26, (శ్రీచక్ర) : అక్రమంగా తరలిస్తున్న యూరియా లను మాధవరం చెక్ పోస్టు దగ్గర వ్యవసాయ అధికారులు సోమవారం రాత్రి పట్టుకున్నారు. వ్యవసాయ అధికారులు తెలిపిన వివరాలు మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ట్రేడర్స్ దుకాణం నుంచి కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా నెలహాల్లి కి గ్రామానికి చెందిన శంకరప్ప గౌడు అనే వ్యక్తి బొల్లోర వాహనం లో దాదాపు రూ. 1.28 లక్ష విలువ చేసే 110 సంచులు యూరియా ను తరలిస్తుండగా మాధవరం చెక్ పోస్టు వద్ద పోలీసుల తనిఖీల్లో చెక్ పోస్టు అధికారులు, ఎరువులను పోలీసులుగుర్తించిపట్టుకున్నారు.ఎరువులనుస్వాధీనం చేసుకుని వ్యవసాయాధికారులకు అప్పగించారు. అనంతరం మాధవరం పోలీస్ స్టేషన్ లో వ్యవసాయాధికారి జీరాగణేష్, వీఆర్ఏ ఆధ్వర్యంలో పంచనామ చేసి రైతు పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు , వ్యవసాయ అధికారులు తెలిపారు.

## వినాయకుడి మండపాల వద్ద జాగ్రత్త లు పాటించండి....

-భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో పండుగ ను జరుపుకోండి.....

-అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలి-ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి



మంత్రాలయం, ఆగస్టు 26,(శ్రీచక్ర) :వినాయక చవితి సందర్భంగా నేడు జరుగుతున్న వినాయకుడి మండపాల్లో జాగ్రత్త గా వ్యవహారించాలని, ప్రత్యేకించి రాత్రి సమయాల్లో మంటపాల దగ్గర మెలుకువతో ఉండాలని,విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంగళవారం మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి సూచించారు. ముందుగా ఆయన నేడు వినాయక చవితి సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గ ప్రజలకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని, ఆది దేవుని ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని,పంటలు సంమృద్ధిగా పండాలని ఆయన ఆకాంక్షించారు. మండపాల వద్ద అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని కోరారు.

## శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శం

### కొత్తపల్లి గుడిసెలలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు





తుగ్గలి, ఆగస్టు 26 (శ్రీచక్ర): శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శమని, ఎలా జీవించాలి, ఎలా జీవించకూడదో శ్రీమద్రామాయణం తెలుపుతుందని, అందుకే అందరూ శ్రీమద్రామాయణాన్ని చదివితే దేశానికి, ధర్మానికి సేవచేసినవారవుతారని తెలుగు పండితులు ధార్మికోపన్యాసకులు బి. రాజా జయచంద్రన్ అన్నారు. తుగ్గలి మండలం, కొత్తపల్లి గుడిసెల గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమైన ధార్మిక కార్యక్రమంలో మొదటిరోజు శ్రీమద్రామాయణంపై ప్రవచించారు. ఈ కార్యక్రమాలు శనివారం వరకు కొత్తపల్లి గుడిసెల గ్రామంలోని శ్రీ కోదండరామాలయం నందు ప్రతిరోజు ధార్మిక ప్రవచనంతోపాటు స్థానిక భజన మండలిచే భజనలు, ముగింపు సందర్బంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు కొమ్ము వెంకటేశ్వర్లు, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ. కోదండరాముడు, మాజీ స్థానిక భజన మండలి సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మట్టితో చేసిన వినాయక విగ్రహాలనే వాడండి.

### కాజులూరులో జెడ్పీ పాఠశాల విద్యార్థులు ర్యాలీ






కాజులూరు, ఆగస్టు 26( శ్రీచక్ర)పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలు కోలపకుండా స్వచ్ఛమైన మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలని కాజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలో రాలే నిర్వహించారు.ఈమేరకు మంగళవారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వారు ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి ఆధ్వర్యంలో స్కౌట్ టీచర్ జి.బుజ్జిబాబు పర్యవేక్షణలో విధ్యార్ధినీ, విద్యార్థులతో గ్రామం అంతా ర్యాలీగా తిరిగి అవగాహన కల్పించారు.రానున్న వినాయక చవితి పురస్కరించుకుని ప్లాస్టర్ పారిస్ తో తయారు చేసే రంగుల విగ్రహాలతో కాకుండా సాంప్రదాయ రంగులతో తయారు చేసిన లేదా రంగు లేని మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని గ్రామస్తులకు అవగాహన కలిగించారు. మండల పరిషత్ కూడలి వద్ద విద్యార్థులంతా మానవహారాన్ని ఏర్పరచి గ్రామస్తులను చైతన్య పరిచారు. ఈ ర్యాలీలో పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి స్టాఫ్ సెక్రటరీ కె హరినాథ్, కె. భాస్కర్ సత్య ప్రసాద్, షేక్ వలీ భాషా, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను వినియోగించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి

### మంత్రి సుభాష్ చేతులు మీదుగా వినాయక ప్రతిమలు వితరణ





రామచంద్రపురంలో శ్రీ లక్ష్మి గణపతి ఏజెన్సీ ఆధ్వర్యంలో పంపిణీ.రామచంద్రపురం, ఆగస్టు 26( శ్రీచక్ర) ప్రతి ఒక్కరూ రానున్న వినాయక చవితి సందర్భంగా మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన రామచంద్రపురం పట్టణంలో మార్కెట్ సెంటర్ లో గల శ్రీ లక్ష్మి గణపతి ఏజెన్సీస్ తరపున అందజేసిన మట్టి గణపతి ప్రతిమలను గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రజలు మంత్రి సుభాష్ చేతులు మీదుగా అందజేశారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం ఆనవయితీగా కొనసాగుతోంది అదే రీతిలో ఈ వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం మంత్రి వాసంశెట్టి సుభాష్ ,ఆయన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం పాల్గొని స్థానిక ప్రజలకు వినాయక ప్రతిమలను, వినాయక వ్రత కల్ప పుస్తకాలు అంద చేశారు. ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన పలువురు శ్రేణులు పాల్గొన్నారు.

## కోలంక సొసైటీలో ఎరువులు అకస్మిక తనిఖీ





కాజులూరు , ఆగస్టు 26( శ్రీచక్ర) రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఏడి కె.బాబురావు, కాజులూరు వ్యవసాయ అధికారి వి. అశోక్ లు కోలంక సొసైటీలో ఎరువులు తనిఖీ చేశారు. ఈ మేరకు మంగళవారం కాజులురు మండలంలో గల కోలంక సొసైటీలలో వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశాలు మేరకు రైతాంగానికి యూరియా , ఇతర ఎరువులు కొరత రాకుండా చూసే ఉద్దేశంలో సొసైటీ నందు గల యూరియా నిల్వలు, రికార్డులు క్షుణంగా తనిఖీ చేయడం జరిగిందని ఎడి బాబురావు తెలియజేశారు.అదే సమయంలో అక్కడ ఉన్న రైతులలో కూడా మాట్లడడం జరిగిందన్నారు .రైతులకు అధిక యూరియు వినియోగం ఏమాత్రం ఉపయోగకరం కాదని అలా వాడితే భుసారానికి నష్టం కరిగిస్తుందని ఎడి పేర్కొన్నారు .యూరియకి ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగం పై రైతులకు అవగాహన కల్పించారు . సొసైటీలో రికార్డులు నిర్వాయాణపై సూచనలు చేసారు. రైతాంగానికి యూరియా కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే మండల కేంద్రమైన కాజులూరులోగల మన గ్రోమోర్ సెంటర్ నందు గల ఎరువుల నిల్వలను విజిలెన్స్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది . ఈ బృందం మన గోయోర్ సెంటర్ నందు గల ఎలువుల నిల్వలు, రికార్డులు నందు నమోదు చేసిన నిల్వలు, కిపాన్ మిషిన్ నందు గల నిల్వలు, బిల్లు బుక్సుని క్షణంగా పరిశీలించారు . స్టాకు మేనేజర్ కి అతిజాగ్రత్తగా రైతులకు పంపిణిచేయాలని సూచించారు . విజిలెన్స్ బృందం తోపాటు వ్యవసాయ అధికారి వి అశోక్, వి.ఆర్.వో తదితరులు పాల్గొన్నారు

## స్నేహభావంతో వినాయకుడి ఉత్సవాలు నిర్వహించుకోవాలి -మంత్రాలయం సిఐ రామాంజులు



మంత్రాలయం ఆగస్టు 26,(శ్రీచక్ర) : అందరూ స్నేహ భావంతో ఐక్యమత్యంగా కలిసి మెలసి వినాయకుడి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మంత్రాలయం సీఐ రామాంజులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శివాంజుల్ అధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు సందర్భంగా పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినాయక మండపాల దగ్గర మండపా నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలన్నారు. మండపాల్లో విద్యుత్ సరఫరా చేసుకునే విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. వినాయక నిమజ్జనం రోజు , డీజే మరియు చిన్నపిల్లలకు అనుమతి లేదన్నారు. పోలీసులు నిర్దేశించిన సమయానికే మండపాల నుంచి వినాయకులను తరలించాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ , ఆంజనేయులు, కానిస్టేబుల్ జమీర్ , పరమేష్ , సోమశేఖర్ , తదితరులు ఉన్నారు.

## మాజీ సీఎం వైయస్ .జగన్మోహన్ రెడ్డిని కలిసిన యువనేత బుట్టాప్రతుల్,



ఎమ్మిగనూరు,ఆగస్టు,26 (శ్రీ చక్ర):-తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలోమాజీ ముఖ్యమంత్రి వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక కుమారుడు రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షుడు బుట్టా ప్రతుల్ మర్యాదపూర్వకంగా కలిశారు.భేటీలో యువతకు తీసుకువచ్చే అవకాశాలు, నియోజకవర్గ అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు.వైయస్ .జగన్ యువ నేతల సేవా శక్తిని ప్రశంసించి, ప్రజల సంక్షేమం కోసం మరింతగా సాయి శక్తుల కృషి చేయాలని సూచించారు

## బిజెపి ఎంపిటిసి సభ్యురాలుని సత్కరించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు

### పలువ్వురు బిజెపి శ్రేణులు అభినందనలు




కాజులూరు, ఆగస్టు 26(శ్రీచక్ర) కాజులూరు మండలం జగన్నాదగిరి బిజెపి ఎంపీటీసీ సభ్యురాలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు కొప్పన లక్ష్మి ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ చేతుల మీదుగా సత్కరించారు.ఈమేరకు భారతీయ జనాపార్టీ సారథ్యం కార్యక్రమానికి, కాజులూరు మండలం నుండి అమలాపురం తరలివెళ్లిన పలువురు బిజెపి శ్రేణులతో ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.దీంతో కాజులూరు మండలం జగన్నాధగిరి గ్రామం నుంచి బిజెపి తరఫున ఎంపిటిసిగా పోటీ చేసి గెలుపొందిన ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మిని ఆయన అభినందించి ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా ఆమెను శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, జిల్లా మహిళా నాయకురాలు తలాటం అమ్మాజీ, జిల్లా కార్యవర్గ సభ్యులు పైడికొండల రామకృష్ణ, మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ,మండల ప్రధాన కార్యదర్శిలు నిమ్మన రాజేష్ వాసంశెట్టి రామకృష్ణ మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, బిజెపి కిస్థాన్ మోర్చ జిల్లా కార్యదర్శి తరాటం వెంకటరమణ మండల కార్యదర్శి నామా శ్రీను, జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, పినిపే సతీష్ చంద్ర, తదితర బిజెపి శ్రేణులు అభినందనలు తెలియజేశారు.

## మట్టి వినాయకుని తయారీలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

విజయవాడ,ఆగస్ట్26 : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మిశ ఐఏఎస్ గారి పిలుపుమేరకు ఎన్టీఆర్ జిల్లా లోని వివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సుమారు 500 మంది మట్టి వినాయకుని తయారీ చేసి ప్రపంచ రికార్డ్ లో పాలుపంచుకున్నట్లు- ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వారు ఎ÷-లాస్టిక్ రహిత మట్టి వినాయకుని తయారు చేయడంలో జిల్లాకు చెందిన ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నలంద డిగ్రీ కళాశాల పిజి సెంటర్ మేరీ స్టెల్లా కళాశాల విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ -టె-క్నాలజీ ఫర్ ఉమెన్, సిద్ధార్థ కళాశాల, నలంద కళాశాల, కేబీఎన్ కళాశాల, ఎస్సార్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రపంచ రికార్డు లో జిల్లా ఎన్ఎస్ఎస్ వాలంటీ-ర్లు పాల్గొని జిల్లాకి ప్రపంచ రికార్డులు పాలుపంచుకున్నందుకు కలెక్టర్కి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రాచీన కోలాట కళలను ప్రోత్సహించి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి: డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు



కాజులూరు, ఆగస్టు 26 (శ్రీచక్ర) సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ పిల్లలందరూ నేర్చుకుంటూ అలాగే మన ప్రాచీన కోలాట కళలను నేర్చుకోవాలని ప్రోత్సహించాలని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు కరప మండలం కరప గ్రామంలో శ్రీ సీతారామ కోలాట భజన మండలి ఆధ్వర్యంలో చిన్నారులకు కోలాట కల నేర్చుకున్న వారికి గజ్జె పూజ ఘనంగా నిర్వహించడం జరిగింది రాజమండ్రి వద్ద కొవ్వూరు గ్రామానికి చెందిన గురువు రోహిణి కుమార్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు సుమారు 550 పైగా ఈ కోలాట కళకు సంబంధించి భజన మండలి ఏర్పాటు చేయటం జరిగిందని అయితే ఈ కళ నేర్చుకోవడం వల్ల భక్తిభవము హరినామస్మరణ మరియు ఆరోగ్యం చాలా బాగుంటుందని ఈ కళలను ఇంకా ముందుకు తీసుకెళ్లాలని ముందు ముందు తన వంతు సహకారం అందిస్తానని డాక్టర్ చప్పిడి తెలియజేశారు ఈ కార్యక్రమానికి సానా సతీష్ బాబు ఫౌండేషన్, గ్రామంలోని చాలామంది దాతలు సహకరించారు గోపిశెట్టి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా ఈ గజ్జె పూజ నిర్వహించి రాత్రి 12 గంటల వరకు భక్తి పరవశంతో ప్రజలు ఆనంద పరవశం పొందారు కార్యక్రమంలో తెలుగుదేశం కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబాతెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దేవు వెంకన్న మహిళా అధ్యక్షురాలు కోనా వెంకటలక్ష్మి బిజెపి మండల అధ్యక్షులు పద్మావతి జనసేన నాయకులు కొండబాబు భోగిరెడ్డి గంగాధర్ యాళ్ల సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలపై నియోజకవర్గపు సమీక్ష





జీలుగుమిల్లి ఆగస్టు 26 (శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని మంగళవారం పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధ్యక్షతన డి.ఎస్.పి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గపు శాంతి భద్రత లా అండ్ ఆర్డర్ పైసమీక్ష నిర్వహించారు .ఈ సమావేశంలో ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ నియోజకవర్గపు ప్రజల భద్రత శాంతి భద్రతలు అమలు చేయాలని సూచించారు చిన్నచిన్న సమస్యలు పెద్దవిగా సమస్యలు తలెత్తకుండా పోలీసులు ప్రజలతో సమన్వయం కలిగి సమస్యను పరిష్కరించాలని సంఘవిద్రోహశక్తులకు తావు లేకుండా చూడాలని యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా అవగాహన సదస్సులు ఏర్పరచాలని అలాగే చట్టాల పట్ల అవగాహన కలిగించాలని పోలీసు ఉన్నత అధికారులకు ఆదేశించారు . కూటమిప్రభుత్వం పట్ల న్యాయస్థానం పోలీసు వ్యవస్థ పట్ల ప్రజలకు నమ్మకం జరగాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సామరస్యంగా పరిష్కరించి ప్రజల మన్ననలను పొందాలని కోరారు .ఈ కార్యక్రమంలో పోలవరం డిఎస్పి ఎం. వెంకటేశ్వరరావు. జీలుగుమిల్లి బి. సిఐ వెంకటేశ్వరరావు. ఎస్సై క్రాంతి కుమార్. పోలవరం సిఐ బాల సురేష్ .కుకునూరు సిఐ రమేష్ బాబు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## భారీ ఖైరతాబాద్ గణేశుడు

### మట్టితో పాటు సంప్రదాయ రంగులు


### నేడు పూజలతో అంకురార్పణ

హైదరాబాద్,ఆగస్ట్26 : వినాయకచవితి అనగానే ఖైరతాబాద్ గణేషుడే గుర్తుకు వస్తాడు. ఈసారి కూడా ఖైరతాబాద్ వినాయకుడు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాడు. భారీ గణపతిని మట్టితో చేశారు. గణేష్ విగ్రహం తయారీ పూర్తి అయింది. ఏటా హైదరాబాద్‌లో ఎటు చూసినా వినాయకచవితి సందడే కనిపించేది. వినాయకచవితి అంటేనే బోలెడంత జోష్ ఉండేది. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. గల్లీ గల్లీలోనూ ఎక్కడ చూసినా గణపయ్య పేరే వినిపించేది. హైదరాబాద్‌లో వినాయకచవితి పండగ ప్రత్యేకతే వేరు. విగ్రహం ప్రతిష్టాపన దగ్గర నుంచీ నిమజ్జనం వరకూ అంతా భక్తి భావంతో ఉప్పొంగిపోతారు. ఘనంగా జరుపుకునేందుకు ఆరాటపడతారు. తమకు తోచిన విధంగా విగ్రాహాలు ప్రతిష్టించేందుకు ఆసక్తి చూపిస్తారు. రెండు, మూడు వారాల క్రితం నుంచే వినాయకచవితి ఉత్సవాల కోసం ఏర్పాట్లు మొదల య్యాయి. ఈసారి కూడా గణేష్ పండుగ కోసం ఉత్సాహంగా ఏర్పాట్లు చేసుకున్నారు. వినాయకుడిని పూజిస్తే లోకకల్యాణం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని నమ్మకం. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు, సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానాలు అందించారు.

# యూరియా సరఫరాపై విజిలెన్స్ నిఘా

విజయవాడ, ఆగస్టు 26, ఏపీలో పలుచోట్ల యూరియా సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇదే విషయంపై రాష్ట్ర వ్యవసాయశాఖ ఫోకస్ పెట్టింది. యూరియా కొరత రానివ్వకుండా చర్యలు చేపట్టామని వెల్లడించింది. విజిలెన్స్ నిఘా ఏర్పాటు చేశామని? జిల్లాల వారీ మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపింది.తెలుగు రాష్ట్రాల్లో యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఇరు ప్రభుత్వాలు కూడా యూరియా సరఫరా విషయంలో ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నాయి. యూరియా కొరత లేకుండా తక్షణమే సరఫరా చేయాలని కోరుతున్నాయి.యూరియా సరఫరా విషయంలో రైతులెవరూ ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ తెలిపింది. అవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపింది. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని పేర్కొంది. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు... సమయానికి, సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది.క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టింది.2025 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగింది.గత ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 8,76,928 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ సంవత్సరం అదే కాలానికి 10,96,239 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగమయ్యాయి.గత సంవత్సరం కంటే 2,19,311 మెట్రిక్ టన్నులు అధికంగా ఎరువులను రైతులు కొనుగోలు చేశారు.యూరియా వినియోగం 2024లో 3,74,290 మెట్రిక్ టన్నుల నుంచి ఈసారి 4,57,727 మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇది 83,436 మెట్రిక్ టన్నుల అధిక వినియోగాన్ని సూచిస్తోందని వ్యవసాయ శాఖ వెల్లడించింది.డీఏపీ వినియోగం 1,17,582 మెట్రిక్ టన్నుల నుంచి 1,37,884 మెట్రిక్ టన్నులకు పెరిగింది.పొటాష్ వినియోగం 39,054 మెట్రిక్ టన్నుల నుంచి 54,276 మెట్రిక్ టన్నులకు పెరిగి 15,222 మెట్రిక్ టన్నుల మేర పెరిగింది.యూరియా, ఎరువుల కొరత రాకుండా నెలవారీ సరఫరా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వ్యవసాయశాఖ తాజాగా వెల్లడించింది. కొందరు రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేస్తున్నారని? దీని వల్ల ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు.రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్ ఫెడ్ కు ఎరువుల కేటాయింపులను పెంచుతున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు. అందుబాటులో ఉన్న ఎరువుల్లో ఇకపై 70 శాతం ఎరువులను మార్క్ ఫెడ్ కు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బ్లాక్ మార్కెట్టుకు తరలించిన వారిపై కేసులు పెట్టాలని.. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.అలాంటి వారిపై కఠిన చర్యలు - సీఎం చంద్రబాబురాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా...రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు.


# లేడీ డాన్ అరుణ..



### పెరోల్ లో చేతులు మారిన 2 కోట్లు

నెల్లూరు, ఆగస్టు 26, అంతా శాఖాహారులే?.. కానీ? బుట్టలోని రొయ్యలు మాత్రం మాయం. ప్రస్తుతం రౌడీషీటర్ శ్రీకాంత్ పెరోల్ ఎపిసోడ్‌కు ఈ సామెత సరిగ్గా సరిపోతుందంటున్నారు పొలిటికల్ పండిట్స్. ఈ కేసుకు సంబంధించి పేర్లు బయటికి వచ్చిన నేతలంతా? మాకు సంబంధం లేదంటే మాకు లేదంటున్నారు. కానీ? పెరోల్ మాత్రం వచ్చింది, రచ్చ అయ్యాక మళ్లీ శ్రీకాంత్‌ని లోపలికి నెట్టారు. కానీ.. ఇక్కడ అసలు దోషులెవరన్నది బిగ్ క్వశ్చన్. ఒక హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న, అంతకు ముందు కూడా నేర చరిత్ర ఉన్న వ్యక్తిని పెరోల్ మీద బయటికి తీసుకువచ్చి? అతనితో ఏం చేయిద్దామనుకున్నారన్నది మిలియన్ డాలర్ క్వశ్చన్. ఒక రౌడీషీటర్‌కు అసలు రెండు సార్లు పెరోల్ ఎందుకు ఇచ్చారు? ఈ ప్రభుత్వంలోని ఇద్దరు ఎమ్మెల్యేలు ఎలా సిఫారసు లేఖలు ఇచ్చారు? మానవతా దృక్పథంతో లెటర్ ఇచ్చామన్నదే వాళ్ళ సమాధానమైతే? ఒక కరుడుగట్టిన నేరస్తుడి మీద అంత మానవత్వం ఎందుకు ప్రదర్శించాల్సి వచ్చింది? మా సిఫారసు లేఖలు రిజెక్ట్ అయ్యాయని ఎమ్మెల్యేలు చెబుతున్నారు సరే? మరి పెరోల్ వచ్చేలా పావులు కదిపింది ఎవరు? హోంశాఖలో ఉన్నతాధికారులు పావులు కదిపారా? ఇందులో అసలు హోం మంత్రి అనిత పాత్ర ఎంతవరకు? ఆమె పెరోల్‌కి అనుమతి ఇచ్చారా లేదా? ఈ మొత్తం ఎపిసోడ్‌కు సంబంధించి ఇలాంటి చాలా ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. ఒకవేళ పెరోల్ వద్దని మంత్రి చెప్పి ఉంటే? ఆమె వద్దన్నా అదే డిపార్ట్‌మెంట్‌లో మినిస్టర్ మాట కాదని నేరస్తుడిని బయటికి తీసుకువచ్చింది ఎవరన్నది కూడా తేలాల్సి ఉంది.అసలు గూడూరు ఎమ్మెల్యే సునీల్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని పెరోల్ కోసం ఎవరు అప్రోచ్ అయ్యారన్న డౌట్స్ కూడా ఇప్పుడు పెరుగుతున్నాయట. శ్రీకాంత్ కుటుంబ సభ్యుల పేర్లను పైకి చెబుతున్నా? వాళ్ళని కూడా వెనక నుంచి ఏదో శక్తి డ్రైవ్ చేసిందన్న సందేహాలు పెరుగుతున్నాయి. శ్రీకాంత్ తండ్రి పెరోల్ కోసం తన దగ్గరకు వచ్చారని, అందుకే లెటర్ ఇచ్చానంటున్నారు కోటంరెడ్డి. అయినాసరే? తన సిఫారసు లేఖతో పెరోల్ రాలేదన్నది ఆయన వాదన. అదే నిజమనుకుంటే?. మరి పెరోల్ ఎలా వచ్చింది? తెర వెనక చక్రం తిప్పింది ఎవరన్నది మిస్టరీగా మారింది. ఒకవేళ శ్రీకాంత్ ప్రియురాలు నడిగంటి అరుణ పెరోల్ కోసం ఆ ఇద్దరు ఎమ్మెల్యేలను అప్రోచ్ అయిఉంటే?. ఆమెతో వాళ్ళకున్న సంబంధాలేంటన్న ప్రశ్నలు వస్తున్నాయి. వెనకున్న అదృశ్య శక్తి ఏదో?. శ్రీకాంత్‌ను పెరోల్ మీద బయటికి రప్పించి చేయకూడని పనులేవో చేయించాలనుకుందన్న చర్చ జరుగుతోంది పొలిటికల్ సర్కిల్స్‌లో. ఎమ్మెల్యేలు ఇద్దరూ పెరోల్ కోసం సిఫార్సు చేస్తే? విచారణ తరువాత హోమ్ మంత్రి అనిత వెనక్కి తగ్గారని, పెరోల్ అవసరం లేదని అన్నారని, ఆ తర్వాతే స్టోరీ మారిపోయిందన్నది ఇంకో వెర్షన్. హోమ్ మంత్రి తిరస్కరించిన వెంటనే? సీన్‌లోకి శ్రీకాంత్ లవర్?అరుణ ఎంటరైపోయి?.అనితతో చర్చలు జరిపిందన్న గుసగుసలు సైతం వినిపిస్తున్నాయి సచివాలయవర్గాల్లో. ఆ తర్వాతే పెరోల్ ఫైల్ ఉన్నతాధికారుల దగ్గరకు వెళ్ళి ఓకే అయిందని చెప్పుకుంటున్నారు. ఇక్కడే ఒక పెద్ద డౌట్ వస్తోందట అందరికీ. అసలు పెరోల్‌కు హోమ్ మంత్రి అనుమతి ఇచ్చారా? లేదా అన్నదే ఆ అనుమానం. మంత్రే పెరోల్‌కు రికమండ్ చేశారా? లేక ఫైల్ ఆమె దగ్గరి నుంచి వెళ్ళిపోయాక దాన్ని ఆసరా చేసుకుని? డిపార్ట్‌మెంట్‌లో ఉన్నతాధికారులు చక్రం తిప్పారా అన్న విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది.అదే నిజమైతే? రౌడీ షీటర్ పెరోల్‌కు తెర వెనక నుంచి సహకరించిన ఆ పోలీసు అధికారులెవరో తేలాల్సి ఉంది. ఇందులో? ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలున్నాయి? ఏ పనిమీద నేరస్తుడిని బయటకొచ్చారన్న చర్చ ఇప్పుడు ఏపీ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సైతం తీవ్ర స్థాయిలో జరుగుతోంది. ఈ వ్యవహారంపై ముందు ఎవరూ మట్లాడొద్దని ఎంత కట్టడి చేసినా? పోలీస్ వర్గాల్లో కూడా చర్చ ఆగడం లేదు. హోమ్ శాఖలోని కీలక అధికారి, అలాగే? ప్రభుత్వంలోని అత్యంత ఉన్నతాధికారి నేతృత్వంలోనే పెరోల్ మంజూరైందన్న ప్రచారం జోరుగా జరుగుతోంది సచివాలయ వర్గాల్లో. ఆ పెద్ద ఉన్నతాధికారి హోమ్ శాఖ అధికారిని తన ఛాంబర్‌కు పిలిపించుకుని మరీ? పెరోల్ ఇమ్మన్నట్టు చెప్పుకుంటున్నారు. ఆ స్థాయిలో వచ్చిన రికమండేషన్ కారణంగానే? ఆఘమేఘాల మీద ఫైల్ కదిలి రౌడీ షీటర్ బయటికి వచ్చాడని మాట్లాడుకుంటున్నారు. ఆ? పెద్ద ఉన్నతాధికారికి, శ్రీకాంత్ లవర్ అరుణకు మధ్య అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేలు రికమండ్ చేశాక పెరోల్ ఫైల్..ముందుకు వెళ్ళింది. కానీ? హోమ్ మంత్రి విచారణ తర్వాత ఆగింది. అదే సమయంలో ఉన్నతాధికారులు ఎంటర్ అయ్యారని, దీనికి సంబంధించి దాదాపు 2 కోట్ల రూపాయలు చేతులు మారాయన్న ప్రచారం ఉంది. అదే నిజమైతే? ఆ డబ్బు ఎవరికి చేరింది? ఇందులో హోమ్ మంత్రి, ఇతర అధికారుల పాత్ర ఎంత అన్న విషయమై హాట్ హాట్ చర్చ జరుగుతోంది. ప్రభుత్వంలో ఉన్న పెద్ద అధికారి పాత్ర ఇందులో ఉన్నట్టు వాసన రావడంతో? ఇటు సర్కార్ పెద్దలు కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారట. మరింత లోతుగా అధ్యయనం చేస్తున్నట్టు తెలిసింది. మొత్తం మీద ఒక రౌడీ షీటర్‌కు పెరోల్ వ్యవహారం ఇప్పుడు ఏకంగా ఆంధ్రప్రదేశ్ సచివాలయాన్ని కూడా షేక్ చేస్తోంది.

# రాయలసీమలో వజ్రాల వేట..



కర్నూలు, ఆగస్టు 26, రాయలసీమ ప్రాంతంలో కురిసిన వర్షాలు కర్నూలు, అనంతపురం జిల్లాల ప్రజల అదృష్టాన్ని పరీక్షించే సమయంగా మారాయి! ఖరీఫ్ సాగుతో పాటు ఇక్కడ వజ్రాల వేట కూడా జోరుగా సాగుతోంది. జొన్నగిరి, తుగ్గలి, పెరవలి మండలాల్లో వజ్రాలు దొరుకుతాయనే ప్రచారం ఎప్పటినుంచో ఉంది. ఈ వర్షాలకు భూమి తడిసి, విలువైన రాళ్లు పైకి తేలుతాయన్న మాటలతో.. స్థానికులు, వ్యాపారులు, ఇతర ప్రాంతాల నుంచి వజ్రాల వేటకు వస్తున్నారు.''ఒక్క రాయి దొరికినా మీ అదృష్టమే మారిపోతుంది" అని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వ్యాపారవేత్త భరత్ పలోద్ అన్నారు. సాధారణ రైతులు కూడా కోటీశ్వరులైన కథలు ఈ ప్రాంతంలో ఎంతో మందికి స్ఫూర్తినిచ్చాయని ఆయన తెలిపారు. పలోద్ స్వయంగా 2018లో తొలి వజ్రాన్ని కనుగొన్నారు. ఈ ఏడాది మరొక వజ్రాన్ని రూ. 8 లక్షలకు అమ్ముకున్నానని చెప్పారు.సామాజిక కార్యకర్త దీపికా దుసకంటి గతంలో రూ. 5 లక్షల విలువైన వజ్రాన్ని అమ్మి, ఆ డబ్బుతో పేద పిల్లల చదువుకు సాయం చేసినట్లు గుర్తు చేసుకున్నారు. ''ఈసారి రూ. 10 లక్షల విలువైన వజ్రం దొరికింది. దీన్ని కూడా విద్యార్థుల కోసమే ఉపయోగిస్తాను," అని ఆమె తెలిపారు.వజ్రాలు దొరుకుతున్న వీడియోలు చూసి జొన్నలగిరికి వచ్చానని చిత్తూరుకు చెందిన రైతు గోదావరమ్మ చెప్పారు. "నేను ఆలస్యంగా వచ్చినా, వెతుకులాట కొనసాగిస్తాను. ఒక్కటి దొరికినా మా కుటుంబానికి సాయం అవుతుంది," అని ఆమె అన్నారు.కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ.. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో వజ్రాల గురించి అనేక కథలు ఉన్నాయన్నారు. "ప్రజలు పని కోసం వలస వెళ్లి, వర్షాకాలంలో తిరిగి వచ్చి వజ్రాల వేటలో పాల్గొంటారు. ఇంత పెద్ద మొత్తంలో వజ్రాల వేట సాగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి నేరాలు నమోదు కాలేదు," అని ఆయన తెలిపారు. భూమిని తమదని చెప్పుకుని బయటివారిని అడ్డుకున్న సందర్భాలు ఉన్నప్పటికీ, పెద్దగా గొడవలు లేదా నేరాలకు సంబంధించిన సంఘటనలు జరగలేదని ప్రవీణ్ పేర్కొన్నారు.ఈ సీజన్‌లో చాలా విలువైన వజ్రాలు దొరికినట్లు వార్తలు రావడంతో మరింత ఉత్సాహం పెరిగింది. పెరవలి గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి అనే కూలీకి దొరికిన వజ్రాన్ని స్థానిక వ్యాపారికి రూ. 15 లక్షలకు అమ్ముకున్నాడని సమాచారం. అనంతపురం జిల్లాలో 40 ఎకరాలకు పైగా భూమి ఉన్న పీ బజరంగలాల్, తన భూమిలో వజ్రాల వేటకు అభ్యంతరం లేదని చెప్పారు. చాలామందికి ఇక్కడ వజ్రాలు దొరికాయని, వారికి తాగునీరు, ఆహారం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. "ఈ వజ్రాలు ఇతరుల జీవితాల్లో సంతోషం తెస్తే, నేను పూర్తిగా మద్దతు ఇస్తాను," అని ఆయన అన్నారు.కర్నూలు జిల్లా మద్దికేర మండలానికి చెందిన శ్రీనివాసులు అనే రైతుకు రూ. 2 కోట్లు విలువ చేసే అరుదైన వజ్రం దొరికినట్లు, అది సిండికేట్‌కు చెందిన వ్యాపారులకు అమ్ముకున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ ఏడాది దొరికిన వజ్రాల్లో ఇదే అత్యంత విలువైనదని అధికారులు తెలిపారు. తుగ్గలి మండలం చింతలకొండ గ్రామంలో ప్రసన్న అనే మహిళ తన పొలంలో దున్నుతుండగా మెరిసే రాయి దొరికింది. దానిని స్థానిక వ్యాపారికి రూ. 13.5 లక్షలకు అమ్మింది. ఈ విషయం ఆమె కుటుంబానికే కాకుండా గ్రామంలోని అందరికీ ఆనందాన్ని ఇచ్చిందని గ్రామస్తులు తెలిపారు.జొన్నగిరి, పాగిదిరాయి, ఎర్రగుడి, ఉప్పర్లపల్లి వంటి ప్రాంతాల్లో వజ్రాల వేట వర్షాకాలంలో ఎక్కువగా ఉంటుంది. భారీ వర్షాల కారణంగా భూమిలోపల ఉన్న రాళ్లు బయటపడతాయని అంటూ ఉంటారు. అయితే చాలామంది ఖాళీ చేతులతోనే తిరిగి వెళ్తారు. అయినా అప్పుడప్పుడు దొరికే వజ్రాలు వేలాది మందికి స్ఫూర్తిని ఇస్తుంటాయి.కొన్ని సిండికేట్‌లు వజ్రం నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేసి, తక్కువ ధరకు కొనేందుకు ప్రయత్నిస్తాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిని ఎదుర్కోవడానికి కొంతమంది స్థానికులు ఆన్‌లైన్ వేలం లేదా సోషల్ మీడియాలో తమ వజ్రాలను యాడ్స్? రూపంలో పెట్టి మెరుగైన ధరలను పొందుతున్నారు. ఈ వ్యాపారంపై ప్రభుత్వం ఎలాంటి నిబంధనలను రూపొందించలేదు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఉన్నప్పుడు వజ్రాలకు ఎందుకు ఉండకూడదని పలువురు వంటి రైతులు ప్రశ్నిస్తున్నారు.ఈ వజ్రాల వేట శతాబ్దాల చరిత్రను కలిగి ఉంది. విజయనగర రాజుల ఖజానాలోకి రాయలసీమలో దొరికిన వజ్రాలు వెళ్లాయని జానపద కథలు చెబుతున్నాయి. ఈ వజ్రాల వేట కేవలం డబ్బు సంపాదించడం మాత్రమే కాకుండా, ఈ ప్రాంత ప్రజల జీవన శైలిలో ఒక భాగం అయింది. వలస వెళ్లిన కుటుంబాలు.. వర్షం పడగానే తిరిగి వచ్చి అదృష్టాన్ని పరీక్షించుకుంటాయి. కఠినమైన భూభాగంలో, అదృష్టం, విశ్వాసం, పట్టుదలపై ఆధారపడిన ఈ వజ్రాల వేట, ఈ ప్రాంతంలో ఒక ప్రత్యేకమైన సాంప్రదాయంగా కొనసాగుతోంది.

# స్పోర్ట్స్ న్యూస్

## నేను బ్యాటింగ్ వచ్చినప్పుడు గ్లౌవ్స్ ఇవ్వండి.. ఆ అంపైర్‌పై సచిన్ సెటైర్స్

క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో ఎన్నోసార్లు తప్పుడు నిర్ణయాలకు బలయ్యాడు. డీఆర్ఎస్ లేకపోవడంతో అంపైర్ల నిర్ణయాలు సవాల్ చేసే అవకాశం సచిన్‌కు దక్కలేదు. అంపైర్లు తప్పుడు నిర్ణయాలు ఇవ్వకపోతే సచిన్ మరిన్ని శతకాలు చేసేవాడని అతని ఫ్యాన్స్ కామెంట్ చేస్తుంటారు. 24 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో 100 శతకాలు సాధించిన సచిన్‌కు లైఫ్‌లో ఒక అంపైర్ మాత్రం విలన్‌గా మిగిలిపోయాడు. అతను ఎవరో కాదు వెస్టిండీస్‌కు చెందిన స్టీవ్ బక్నర్. అతను ఇచ్చిన రెండు నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. ముఖ్యంగా 2003లో గబ్బా, 2005లో ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌ల్లో స్టీవ్ బక్నర్ ఇచ్చిన నిర్ణయాలను ఇప్పటికీ అభిమానులు



మరిచిపోలేరు. భావోద్వేగాలను బాగా కంట్రోల్ చేసుకునే సచిన్ అంపైర్ల తప్పుడు నిర్ణయాల వల్ల ఔటైనా నిశబ్దంగానే వెళ్లిపోయేవాడు కానీ ఎలాంటి వాగ్వాదానికి దిగేవాడు కాదు. రూడీ కోర్ట్జెన్, డారిల్ హార్పర్, సైమన్ టాఫెల్ లాంటి అంపైర్లు కూడా సచిన్ విషయంలో చాలా సార్లు తప్పుడు నిర్ణయాలు ఇచ్చారు. కానీ స్టీవ్ బక్నర్ కారణంగా సచిన్ సెంచరీలు చేసుకునే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ఈ వివాదాస్పద నిర్ణయాలపై చాలా తక్కువగా స్పందించే టెండూల్కర్.. తాజాగా బక్నర్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. రెడ్ ఇట్ ఫ్లాట్‌ఫామ్ వేదికగా అభిమానులతో సచిన్ సరదాగా మాట్లాడాడు. ఈ సందర్భంగా స్టీవ్ బక్నర్ గురించి ఏదైనా చెప్పాలని ఓ అభిమాని అడగ్గా.. సచిన్ చిరునవ్వుతో సరదా వ్యాఖ్యలు చేశాడు. 'నేను బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఆయనకు బాక్సింగ్ గ్లోవ్స్ ఇవ్వండి. అప్పుడు ఆయన ఫింగర్ ఎత్తలేరు.'అని అన్నాడు. ప్రస్తుతం ఈ జోక్ నెట్టింట వైరల్‌గా మారింది. 2003 బ్రిస్బేన్ టెస్టులో ఆసీస్ పేసర్ జాసన్ గిల్లెస్పీ వేసిన బంతికి సచిన్ బ్యాట్ తగలకుండా పైకి ఎత్తాడు. అయితే బంతి ఎత్తుగా ప్యాడ్‌లను తాకినా, బక్నర్ ఎల్బీడబ్ల్యూ ఇచ్చేశాడు. రీప్లేలో మాత్రం ఆ బంతి స్టంప్స్ కంటె ఎత్తులో పోయినట్లు తేలింది. ఈ నిర్ణయానికి సచిన్ అవాక్కయ్యాడు. సచిన్ విషయంలో తాను చేసిన తప్పిదాలను ఓ ఇంటర్వ్యూలో బక్నర్ అంగీకరించాడు. గిల్ చీ కోహ్లీ చీ సచిన్.. తొలి 37 టెస్ట్‌ల్లో అత్యధిక పరుగులు, సెంచరీలు చేసింది ఎవరంటే? గిల్ చీ కోహ్లీ చీ సచిన్.. తొలి 37 టెస్ట్‌ల్లో అత్యధిక పరుగులు, సెంచరీలు చేసింది ఎవరంటే?'నా తప్పుడు నిర్ణయాల వల్ల సచిన్ రెండు సార్లు ఔటయ్యాడు. ఏ అంపైర్ అయినా తప్పుడు నిర్ణయం ఇవ్వాలని అనుకోడు. అలా అనుకుంటే వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. మానవ తప్పిదాలుగానే భావించాలి. ఒకసారి ఆస్ట్రేలియాలో ఎల్బీడబ్ల్యూ విషయంలో సచిన్‌ను ఔటిచ్చా. కానీ బంతి వికెట్ల కంటే హైట్ వెళ్లింది. మరోసారి ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో క్యాచ్ ఔట్‌గా ఇచ్చాను. కానీ బంతి బ్యాట్‌కు దూరంగా ఉంది. ఈడెన్ గార్డెన్స్‌లో భారత్ బ్యాటింగ్ చేస్తున్నప్పు ఏది వినపడదు. ఎందుకంటే మ్యాచ్‌కు లక్షల్లో వస్తారు. ఆ తప్పిదాల పట్ల నేను ఇప్పటికి పశ్చాత్తాపానికి గురవుతాను. తప్పిదాలు చేయడం మానవసహజం.. వాటిని అంగీకరించడం కూడా జీవితంలో భాగమనేది నా అభిప్రాయం.'అని బక్నర్ చెప్పుకొచ్చాడు.

## టీమిండియా మేనేజర్‌గా జనసేన ఎమ్మెల్యే కొడుకు!






ఆసియా కప్ 2025 బరిలోకి దిగే భారత జట్టు మేనేజర్‌గా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మాజీ వైస్ ప్రెసిడెంట్ పీవీఆర్ ప్రశాంత్ ఎంపికయ్యారు. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈ వేదికగా ఆసియా కప్ 2025 జరగనుండగా.. టీమిండియా వ్యవహారాలను పీవీఆర్ ప్రశాంత్ పర్యవేక్షించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరానికి చెందిన ప్రశాంత్.. వెస్ట్ గోదావరి క్రికెట్ టీమ్ తరఫున క్రికెట్ ఆడాడు. ప్రశాంత్ తండ్రి భీమవరం జనసేన ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ రామంజనేయులు పులపర్తి. మాజీ మంత్రి, భీమ్లి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావుకు అల్లుడు. 1997లో వెస్టిండీస్ పర్యటనకు వెళ్లిన భారత జట్టుకు విజయవాడ మాజీ మేయర్ డీవీ సుబ్బారావు మేనేజర్‌గా వ్యవహరించారు. ఆ తర్వాత మరో ఆంధ్ర వ్యక్తి టీమిండియా మేనేజర్‌గా ఎంపికవ్వడం ఇదే తొలిసారి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలిచిన భారత జట్టుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) సెక్రటరీ దేవ్‌రాజ్ మేనేజర్‌గా వ్యవహరించాడు. ఐపీఎల్ 2025 అనంతరం హెచ్‌సీఏ నిధుల గోల్‌మాల్ కేసులో ఆయన అరెస్ట్ అయ్యారు. ఆసియా కప్ 2025 టోర్నీలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, హాంగ్ కాంగ్, ఒమన్, యూఏఈలు బరిలోకి దిగుతున్నాయి. సెప్టెంబర్ 10 యూఏఈతో తొలి మ్యాచ్ ఆడనున్న భారత్.. 14న పాకిస్థాన్‌తో హైఓల్టేజ్ మ్యాచ్ ఆడనుంది.

## ఆసియాకప్ 2025 జట్టులో చోటు లేక కాదు.. తొక్కెయ్యడానికే శ్రేయస్ అయ్యర్‌పై వేటు!

ఆసియాకప్ 2025 బరిలోకి దిగే భారత జట్టును అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో సీనియర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. చివరకు స్టాండ్ బై లిస్ట్‌లోనూ అయ్యర్‌కు అవకాశం కల్పించలేదు. అయితే జట్టుకు ఎంపిక కాకపోవడం వెనుక శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదని, అలాగే తమ తప్పిదం కూడా లేదని అగార్కర్ వివరణ ఇచ్చాడు. జట్టులోకి 15 మంది ఆటగాళ్లను మాత్రమే తీసుకుంటామని, దురదృష్టవశాత్తు అయ్యర్‌కు చోటు లేదన్నాడు. అయితే అయ్యర్‌ను తప్పించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మాజీ క్రికెటర్లతో పాటు అభిమానులు సెలెక్టర్లపై మండిపడుతున్నారు. హెడ్ కోచ్ గౌతం




గంభీర్‌పై కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. వాస్తవానికి గతేడాదిగా శ్రేయస్ అయ్యర్ వైట్ బాల్ ఫార్మాట్‌లో మెరుగైన ప్రదర్శన చేసినా అతన్ని ఆసియాకప్‌కు ఎంపిక చేయకపోవడం ఏంటని అభిమానులు మండిపడుతున్నారు. వాస్తవానికి ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు కూడా అయ్యర్‌ను సెలెక్టర్లు పట్టించుకోలేదు. కానీ ఇంగ్లండ్‌తో సిరీస్‌లో విరాట్ కోహ్లీ గాయంతో అనూహ్యంగా తుది జట్టులో చోటు దక్కించుకున్న శ్రేయస్ అయ్యర్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. జట్టులో నుంచి తప్పించలేని పరిస్థితి కల్పించాడు. దాంతో ఛాంపియన్స్ ట్రోఫీలో అయ్యార్‌ను కొనసాగించారు. ఆ తర్వాత ఏం జరిగిందో అందరికి తెలుసు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ ఐసీసీ టోర్నీలోనే కాదు.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ శ్రేయస్ అయ్యర్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. 188 స్ట్రైక్‌రేట్, దాదాపు 50 సగటుతో పరుగుల మోత మోగించాడు. ఈ సీజన్ ఐపీఎల్ అయ్యర్‌కు కెరీర్ బెస్ట్ అని చెప్పొచ్చు. 175 స్ట్రైక్‌రేట్ 50 సగటుతో 604 పరుగులు చేశాడు. ఎన్నో చిరస్మరణీయమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. 11 ఏళ్ల తర్వాత పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చాడు. ఇలాంటి ఆటగాడిని ఆసియా కప్ 2025 ఎంపిక చేయకపోవడం అందర్నీ విస్మయ పరుస్తోంది. ఆసియా కప్ జట్టులో ఇద్దరు వికెట్ కీపర్లు ఉన్నా.. స్టాండ్ బై లిస్ట్‌లో మరో వికెట్ కీపర్‌ను ఉంచారు. ఆసియా కప్ జట్టుకు ఎంపికైన ఆటగాళ్లలో చాలా మంది గణంకాలు అయ్యర్ కంటే చాలా దారుణంగా ఉన్నాయి. అయినా అయ్యర్ పేరును కనీసం స్టాండ్‌బై లిస్ట్‌లో చేర్చలేదంటేనే.. అతని సేవలను వాడుకోవడానికి టీమిండియా మేనేజ్‌మెంట్‌కు ఆసక్తిలేదనే విషయం స్పష్టంగా అర్థమవుతోంది. జట్టులో చోటు లేక కాదు.. అయ్యర్ కెరీర్‌ను నాశనం చేసేందుకే అతని పక్కన పెట్టారనే అభిప్రాయం కలుగుతోంది.

## కళ్లు చెదిరే క్యాచ్ పట్టిన విల్ జాక్స్..



ద ఓవల్: ఇంగ్లండ్ ఆల్ రౌండర్ విల్ జాక్స్ కళ్లు చెదిరే క్యాచ్ పట్టాడు. ద హండ్రెడ్ క్రికెట్ టోర్నీలో ఓవల్ ఇన్‌విన్సిబుల్ తరఫున ఆడుతున్న అతను.. ఫీల్డింగ్‌తో తన ట్యాలెంట్ చాటాడు. లండన్ స్పిరిట్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో బ్యాటర్ ఓలీ పోప్ భారీ షాట్ కొట్టే ప్రయత్నం చేశాడు. సామ్ కరన్ బౌలింగ్‌లో మిడాన్ మీదుగా షాట్ ఆడాడు. అయితే ఆ బంతి మిడాన్ మీదుగా వెళ్తున్న సమయంలో అక్కడ ఫీల్డింగ్ చేస్తున్న విల్ జాక్స్ జంప్ చేస్తూ క్యాచ్ పట్టాడు. స్టన్నింగ్ రీతిలో ఒక్క చేయితోనే ఆ క్యాచ్ అందుకున్నాడు. విల్ జాక్స్ క్యాచింగ్ వీడియో వైరల్ అవుతున్నది. ఈ మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో లండన్ స్పిరిట్ జట్టుపై ఓవల్ ఇన్విన్సిబుల్ జట్టు గెలిచింది. తొలుత ఫీల్డింగ్‌లో సత్తా చాటిన జాక్స్ ఆ తర్వాత బ్యాటింగ్‌లోనూ దుమ్మురేపాడు. అతను కేవలం 27 బంతుల్లో 45 రన్స్ చేశాడు. మరో 20 బంతులు ఉండగానే 153 రన్స్ టార్గెట్‌ను ఇన్విన్సిబుల్ జట్టు ఛేజ్ చేసింది. ద హండ్రెడ్ టోర్నీ పాయింట్ల పట్టికలో ఇన్విన్సిబుల్ జట్టు టాప్‌లో ఉన్నది. 8 మ్యాచ్‌లు ఆడిన ఆ జట్టు 24 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది.

## ఆసియా కప్‌కి జట్టు ప్రకటించిన ఒమన్.. కెప్టెన్ ఎవరంటే..



ఆసియాకప్-2025 సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రికెట్ బోర్డులు ఒక్కొక్కటిగా తమ జట్లను ప్రకటిస్తున్నాయి. తాజాగా ఒమన్ కూడా ఈ టోర్నీలో పాల్గొనే జట్టును ప్రకటించింది. 17 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను మంగళవారం వెల్లడించింది. ఈ జట్టుకు భారత సంతతికి చెందిన ఓపెనింగ్ బ్యాటర్ జతీందర్ సింగ్ నాయకత్వం వహించనున్నాడు. జతీందర్ పంజాబ్‌లోని లుధియానాలో జన్మించాడు. ఇతనితో పాటు వినాయక్ శుక్లా, సమయ్ శ్రీవాస్తవ, ఆర్యన్ బిస్త్ తదితర భారత సంతతికి చెందిన ఆటగాళ్లు ఉన్నారు. ఎరోవైపు సూఫియాన్ యూసుఫ్, జిక్రియా ఇస్లాం, ఫైజల్ షా, నదీం ఖాన్ కొత్తగా టి20 జట్టులో చోటు దక్కించుకున్నారు. ఒమన్ తొలిసారి ఆసియాకప్‌లో ఆడే అర్హత సాధించడం కొసమెరుపు. ఒమన్.. భారత్, పాకిస్థాన్, యుఎఇ ఉన్న గ్రూప్-ఎలో చోటు దక్కించుకుంది. సెప్టెంబర్ 12న ఒమన్ తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 15న యుఎఇతో, సెప్టెంబర్ 19న భారత్‌తో మ్యాచ్ ఆడుతుంది. ఒమన్ తొలిసారి ఆసియాకప్ (ంబతిజీ అబీజూ-2025) ఆడటంపై జట్టు ప్రధాన కోచ్ దులీప్ మెండిస్ హర్షం వ్యక్తం చేశారు. ఆసియాకప్‌లో ఆడటం తమ జట్టుకు లభించిన గొప్ప అవకాశమని.. గ్లోబల్ వేదికపై తమ జట్టు నైపుణ్యాలు ప్రదర్శించే అవకాశం రావడం సంతోషమని అన్నారు.

## ఆ తెలుగు సినిమా నాకు బాగా నచ్చింది: సచిన్ టెండూల్కర్

ఇటీవల విడుదలైన చిత్రాల్లో సౌతిండియాకు చెందిన 3ఃఊఐ మూవీ తనకు బాగా నచ్చిందని భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తెలిపాడు. తాజాగా రెడిట్‌లో అభిమానులతో చిట్ చాట్ చేసిన సచిన్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఈ సందర్భంగా ఓ యూజర్.. తరుచుగా సినిమాలు చూస్తారా? ఫేవరేట్ చిత్రాలు ఏంటి? అని అడిగాడు. టైమ్ దొరికితే సినిమాలు చూస్తానని చెప్పిన సచిన్.. ఈ మధ్యకాలంలో తనకు 3బీహెచ్‌కే, అత తంబైచ నాయ్ అనే చిత్రాలు బాగా నచ్చాయని తెలిపాడు. 3 బీహెచ్‌కే తమిళ మూవీ కాగా .. అత తంబైచ మాత్రం మరాఠీ



మూవీ. 3 బీహెచ్‌కే తెలుగులో కూడా విడుదలైంది. ఓ లోయర్ మిడిల్ క్లాస్ ఫ్యామిలీ 3 బీహెచ్‌కే ఫ్లాట్ కొనుగోలు చేసేందుకు పడ్డ కష్టాలను ఈ సినిమాలో చూపించారు. సిద్దార్థ్ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రంలో అతనికి తండ్రిగా శరత్ కుమార్ నటించారు. ఈ మూవీ మిడిల్ క్లాస్ యువతకు బాగా కనెక్ట్ అయ్యింది. లోయర్ మిడిల్ క్లాస్ ఫ్యామిలీ నుంచే వచ్చిన సచిన్.. స్టార్ క్రికెటర్‌గా ఎదిగి.. కోటీశ్వరుడయ్యాడు. దాంతోనే ఈ సినిమాకు సచిన్ బాగా కనెక్ట్ అయ్యాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. క్రికెట్ ఎంతో ఇచ్చిందని ఈ దేశం కోసం ఏం చేస్తున్నారని ప్రశ్నించగా.. సచిన్ ఫౌండేషన్ ద్వారా సేవ చేస్తున్నానని మాస్టర్ బదులిచ్చాడు. అర్జున్ టెండూల్కర్ నిశ్చితార్థం వార్తల గురించి అడగ్గా.. నిజమేనని సచిన్ బదులిచ్చాడు. 'అర్జున్ టెండూల్కర్ నిశ్చితార్థం జరిగింది. అతను జీవితంలో తదుపరి అడుగు వేయడం చూడటానికి మేమంతా ఉత్సాహంగా ఉన్నాం.'అని తెలిపాడు. ప్రముఖ వ్యాపార వేత్త రవి ఘాయ్ మనవరాలు అయిన సానియా చందోక్‌తో అర్జున్‌కు నిశ్చితార్థం జరిగింది. అత్యంత సన్నిహితుల మధ్య ఈ కార్యక్రమం నిర్వహించారు. సారా టెండూల్కర్‌కు సానియా చందోక్ అత్యంత క్లోజ్ ఫ్రెండ్. అక్క దగ్గరకు వచ్చే క్రమంలో సానియా చందోక్‌ను అర్జున్ ప్రేమలో పడేసినట్లు తెలుస్తోంది. సారా టెండూల్కర్‌కు అనుమానం రాకుండా ఈ ఇద్దరూ ప్రేమయాణం నడిపించినట్లు వార్తలు వచ్చాయి. వీరి ప్రేమ వ్యవహారం తెలిసి సారాతో పాటు సచిన్ కూడా ఆశ్చర్యపోయాడంట. ప్రేమ వ్యవహారం తెలిసిన వెంటనే ఇరు కుటంబాలు నిశ్చితార్థం జరిపించినట్లు తెలుస్తోంది.

# మినప్పప్పుతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు.. బరువుకు చెక్, ఇంకా



మనం తీసుకునే ఆహారాలలో పప్పులకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు వంటి పప్పులు పోషకాలు సమృద్ధిగా ఉండి మనకు ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. ప్రస్తుత మనం మినపప్పు యొక్క ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకుందాం. సహజంగా మనం అందరి ఇళ్లలోనూ మినపప్పును ఎక్కువగా ఉపయోగిస్తాం. ప్రతిరోజు ఉదయం బ్రేక్ఫాస్ట్ చేసుకోవడానికి మినపప్పును వాడుతూ ఉంటాం. మినప్పప్పులో ఫుల్ పోషకాలు ఇడ్లీ, దోశ, వడ ఇలా మినప్పప్పు తో చేసే అనేక ఆహారాలు మన శరీరానికి కావలసిన పోషకాలను ఇస్తున్నాయి. మినప్పప్పు లో ప్రోటీన్, ఫైబర్, ఐరన్, మాంగనీస్, పొటాషియం, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. మినప్పప్పు లో ప్రోటీన్ మరియు ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది బరువు తగ్గించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న వారికి మంచి ఎంపికగా చెప్పవచ్చు. మినప్పప్పుతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు మినప్పప్పులో అధిక ప్రోటీన్ కంటెంట్ కండరాల నిర్మాణంలో దోహదం చేస్తుంది. ఇది మెటబాలిజాన్ని పెంచుతుంది. బరువు నిర్వహణలో సహాయపడుతుంది.మినప్పప్పులోని ఫైబర్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. మీరు ఎక్కువసేపు తృప్తిగా ఉండేలా చేస్తుంది. చిరుతిండ్లు తినాలనే కోరికను తగ్గిస్తుంది. ఈ పప్పు తక్కువ క్యాలరీలతో కూడి ఉంటుంది. మినప్పప్పును ఆహారంలో భాగంగా చేర్చడం అదనపు క్యాలరీలు జోడించకుండా అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఖనీలివతీవట ఃఎ రోజంతా చురుకుగా ఉండేలా చేసే మినప్పప్పు మినప్పప్పు లో ఉండే పోషకాలు బరువు తగ్గించే ప్రయత్నాలకు తోడ్పడుతూ మొత్తం ఆరోగ్యాన్ని మద్దతును ఇస్తాయి. ఐరన్ శక్తి స్థాయిలను పెంచుతాయి. మినప్పప్పుతో చేసిన ఆహారాలు మీరు రోజంతా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మినప్పప్పులో ఉండే పొటాషియం శరీరంలోని ద్రవ సమతుల్యతను నిర్వహించడంలో సహాయపడుతుంది. హైబీపీ, డయాబెటిస్ కు మినప్పప్పుతో చెక్ మెగ్నీషియం కండరాల పనితీరుకు మద్దతు ఇస్తుంది.మినప్పప్పు ఎముకలకు బలాన్ని ఇస్తుంది.రక్తపోటును మెరుగుపరచటానికి, డయాబెటిస్ ను తగ్గించటానికి సహా యపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రక్త హీనతను నివారించటానికి కూడా మినప్పప్పు ఉపయోగపడుతుంది. మినప్పప్పు అనేక ప్రయోజనాలను అందించినప్పటికీ, ప్రభావవంతమైన బరువు తగ్గడానికి సమతుల్య ఆహారం మరియు నిత్యం వ్యాయామం చేయడం అనేది అవసరం. మినప్పప్పును తీసుకునేవారు మితంగా తీసుకోవటం మంచిది.

# దానిమ్మ తొక్కే కదా అని పారేస్తున్నారా? ఈ బెనిఫిట్స్ తెలిస్తే వదిలిపెట్టరు!



దానిమ్మ గింజలు మాత్రమే కాదు దానిమ్మ తొక్కలు కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. చాలామంది దానిమ్మ గింజలు ఒలిచిన తర్వాత తొక్కలను పడేస్తూ ఉంటారు. అయితే దానిమ్మ గింజలలో, మాత్రమే కాదు తొక్కలలో ఉండే పోషకాలు మనకు బాగా ఉపయోగపడతాయి. దానిమ్మ తొక్కలలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్ మరియు ఖనిజాలు ఉంటాయి. దానిమ్మ తొక్కలతో చాలా బెనిఫిట్స్ దానిమ్మ తొక్కలను మన ఆహారంలో భాగంగా చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. దానిమ్మ తొక్కలను ఎండబెట్టి పొడిలా చేసుకుని టీ చేసుకుని తాగవచ్చు. అంతేకాదు దానిమ్మ తొక్కల నుండి తీసిన సప్లిమెంట్లను కూడా మనం తీసుకోవచ్చు. దానిమ్మ తొక్కల పొడిని నీళ్లలో కలిపి పేస్టులా చేసి చర్మానికి, జుట్టుకి రాసుకుంటే కూడా మంచి ఫలితాలు ఉంటాయి. అసలు దానిమ్మ తొక్కలతో ఎటువంటి ఆరోగ్యప్రయోజనాలు కలుగుతాయి అనేది ప్రస్తుతం చూద్దాం.ని దానిమ్మ తొక్కలతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు దానిమ్మ తొక్కలతో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దానిమ్మ తొక్కల లోని ఫైబర్ మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. పేగు కదలికలను క్రమబద్దీకరిస్తుంది. దానిమ్మ తొక్కలు గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, శరీరంలోని కొలెస్ట్రాల్ ను నియంత్రించడానికి బాగా పనిచేస్తాయి. దానిమ్మ తొక్కలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలో మంటను తగ్గించడానికి కూడా దోహదం చేస్తాయి. దానిమ్మ తొక్కలతో అందం, ఆరోగ్యం దానిమ్మ తొక్కలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు నోట్లో బ్యాక్టీరియా పెరుగుదలను నియంత్రిస్తాయి. దంత సమస్యలను నివారిస్తాయి. దానిమ్మ తొక్కలు జుట్టు ఆరోగ్యానికి ఎంతో బాగా పనిచేస్తాయి. చుండ్రు నివారించడానికి, జుట్టు రాలకుండా ఉండడానికి పేస్టులా చేసుకుని తలకు పెట్టుకుంటే మంచిది. ఇక దానిమ్మ తొక్కలను టీ గా గాని, పొడిగా గాని చేసుకొని ఆహారంలో భాగంగా తీసుకోవడం చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. దానిమ్మ తొక్కలు ఇలా తీసుకుంటేనే బెస్ట్ చర్మం యవ్వనంగా కనిపించడానికి, ముడతలు రాకుండా, వృద్ధాప్య ఛాయలు లేకుండా ఉండడానికి దానిమ్మ తొక్కలు ఉపయోగపడతాయి. దానిమ్మ తొక్కలో క్యాన్సర్ ను నివారించే లక్షణాలు ఉన్నాయి. క్యాన్సర్ కణాల పెరుగుదలను ఇవి నిరోధిస్తాయి.ఇన్ని ప్రయోజనాలు ఉన్న దానిమ్మ తొక్కలను ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిది. కాకుంటే మన ఆహారంలో దేనిని భాగంగా చేసుకున్నప్పటికీ దానిని మితంగానే తీసుకోవాలి. అధికంగా తీసుకోవడం అనర్థాలకు కారణం అవుతుంది.

# వాడిన నూనెను మళ్ళీ వాడుతున్నారా? అయితే హాస్పిటల్ లో బెడ్ కన్ఫర్మ్!

మనం వంట చేయడానికి రకరకాల నూనెలను ఉపయోగిస్తూ ఉంటాం. అయితే కొన్ని రకాల వంటలు చేసిన తర్వాత మళ్లీ ఆ నూనెను రీసైకిల్ చేసి వాడుతూ ఉంటాం. కానీ అలా రీసైకిల్ చేయడం ఏమాత్రం మంచిది కాదని వాడిన నూనెను మళ్లీ మళ్లీ వాడటం వల్ల ఆరోగ్యసమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మన సమాజంలో దీనిపైన పెద్దగా అవగాహన లేకపోవడం వల్ల ఇప్పటికి చాలామంది ఇళ్లల్లో వాడిన నూనెను మళ్లీ మళ్లీ వాడుతున్నారు. వాడిన నూనె మళ్ళీ వాడితే వచ్చే రోగాలివే ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ మళ్లీ వేడి చేయడం చాలా ప్రమాదకరమని, అది అనేక అనారోగ్యాలకు దారితీస్తుంది అని చెబుతున్నారు వైద్యులు. నూనెను మళ్లీ మళ్లీ వేడి చేయడం వల్ల అందులో హానికరమైన రసాయనాలు ఉత్పన్నమవుతాయని, ఇవి గుండె జబ్బులు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతాయని




చెబుతున్నారు. నూనె పదేపదే వేడి చేస్తే ట్రాన్స్ ఫ్యాట్స్ పెరిగే ప్రమాదం నూనెని ఎక్కువగా వేడి చేసినప్పుడు అందులో ట్రాన్స్ ఫ్యాట్స్ పెరుగుతాయి. ఇవి ఆరోగ్యానికి హానికరంగా మారుతాయి. అంతేకాదు నూనె వేడి చేయడం వల్ల దాని నాణ్యత క్షీణించి రుచి కూడా మారిపోతుంది. పదేపదే వేడి చేసిన నూనెను వాడడం వల్ల అందులో విషపూరిత పదార్థాలు విడుదలై ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. నూనె మళ్ళీ మళ్ళీ వాడితే విషపూరిత రసాయనాల ఉత్పత్తి గారెలు, పూరీలు, పకోడీలు ఇతర తినుబండారాలు తయారు చేసినప్పుడు మిగిలిన నూనెను పార పోయకుండా మళ్లీ వినియోగించడం వల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని, అందులో ఉత్పన్నమయ్యే హానికరమైన రసాయనాలు శరీరంలో ఫ్రీ రాడికల్స్ పెరిగి కణాలను దెబ్బతీసేలా చేస్తాయని చెబుతున్నారు. ఇక తరచుగా వినియోగించిన నూనెను పదేపదే వినియోగించడం వల్ల హైపర్ టెన్షన్ వచ్చే సమస్య కూడా ఉందని హెచ్చరిస్తున్నారు. వంట నూనెల వినియోగంలో జాగ్రత్త అవసరం ముఖ్యంగా మాంసాహారాన్ని వేయించిన నూనెలను పదేపదే వాడితే అది మిమ్మల్ని కచ్చితంగా ఆసుపత్రి పాలు చేస్తుంది. హాస్పటల్లో బెడ్ రిజర్వ్ చేసుకునే పరిస్థితికి తీసుకువస్తుంది. కనుక ఆరోగ్యంగా ఉండాలని భావించేవారు వంట నూనెల వినియోగంలో జాగ్రత్త వహించాలి, నూనెను వాడుతున్నప్పుడు ఎంతసేపు వేడి చేశాం, ఎంత మొత్తంలో వాడుతున్నాం అనే విషయాలను తెలుసుకొని తదనుగుణంగా ప్రవర్తించాలి. లేదంటే అనవసరమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది.

# చింతపండే కదా అని తేలిగ్గా తీసి పారేశారో..!!




చింతపండు లేదా చింతకాయలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అనేక ఆరోగ్య సమస్యలకు ఇది హోమ్ మెడిసిన్ గా ఉపయోగపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: చింతపండులో శక్తివంతమైన యాంటీమైక్రోబయల్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి హానికరమైన బాక్టీరియా, ఫంగస్తో పోరాడతాయి. తద్వారా ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. సహజ రోగనిరోధక శక్తిని కాలక్రమేణా పెంచుతాయి. కణాలను నష్టం నుండి కాపాడుతుంది: ఫినాలిక్స్ వంటి యాంటీఆక్సిడెంట్ అధికంగా ఉండే సమ్మేళనాలు చింతపండులో ఉన్నాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడం, క్యాన్సర్, గుండె సమస్యలు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: చింతలోని సహజమైన పులుపు లక్షణాలు మలబద్ధకాన్ని నివారిస్తాయి. టార్టారిక్ ఆమ్లం ఉండటం వల్ల ప్రేగు కదలికలను మెరుగుపరుస్తుంది. ఇది ప్రతిరోజూ తేలికగా, సౌకర్యవంతంగా ఉండటానికి సహాయపడుతుంది. సాధారణ కడుపు సమస్యలను తగ్గిస్తుంది: చింతపండు కడుపు నొప్పి, అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. ముఖ్యంగా అజీర్ణం, ఉబ్బరం లేదా తేలికపాటి జీర్ణశయాంతర సమస్యలు తలెత్తితే చింతపండు తీసుకోవడం ద్వారా నివారించవచ్చుఊబకాయం తగ్గించే ఆహారాలు ఇవే!" గాయాలను నయం చేయడంలో సహాయపడుతుంది: చింతచిగురు, చింత చెట్టు బెరడు. గాయాలను నయం చేయడంలో సహాయపడతాయి. గాయాలను శుభ్రపరచడానికి, ఇన్ఫెక్షన్లను తొలగించడానికి, చర్మంపై పైపూతగా పూసినప్పుడు వేగంగా కోలుకోవడానికి మద్దతు ఇస్తుంది.రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: చింతగింజ సారం రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించగలదని అధ్యయనాల్లో తేలింది. ఇది సహజ మార్గాల్లో డయాబెటిస్ నిర్వహణకు ఉపయోగపడుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది: చింతపండు కొలెస్ట్రాల్ స్థాయి, రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ఆరోగ్యకరమైన హృదయ సంబంధ వ్యవస్థకు తోడ్పడుతుంది. గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. చింతపండును సాంప్రదాయకంగా జ్వరం, మలేరియా లక్షణాలను తగ్గించడానికి ఉపయోగిస్తారు. దీని పండు గుజ్జు, ఆకులు శరీర ఉష్ణోగ్రతను తగ్గించి ఉపశమనం కలిగిస్తాయి. పాము విషం ప్రభావాలను తగ్గిస్తుంది: చింతపండు గింజల సారం కొన్ని విష ఎంజైమ్ల ప్రభావాన్ని సైతం తగ్గించగలదని పరిశోధనలో తేలింది. ఇది గ్రామీణ ప్రాంతాల్లో పాము కాటు నుండి విషపూరిత ప్రభావాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాలేయం, శ్వాసకోశ ఆరోగ్యాన్ని కాపాడుతుంది: చింతపండులో హెపాటోప్రొటెక్టివ్, యాంటీ-ఆస్తమాటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇది కాలేయాన్ని కాపాడుతుంది. ఆస్తమా, శ్వాసకోశ మంట లక్షణాలను తగ్గిస్తుంది. చింతపండు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. దీనిని ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని పొందవచ్చు.

# మీ కిడ్నీల ఆరోగ్యం మీ చేతుల్లోనే - ఈ పొరపాట్లు చేయద్దు..!!



కిడ్నీలు ముఖ్యమైన అవయవం. ఇవి రక్తాన్ని శుభ్రపరిచి, వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయి. ఇతర అవయవాల మీద ఉన్న శ్రద్ధ కిడ్నీల పైన కొందరు చూపటం లేదు. ఫలితంగా కిడ్నీ సమస్యలు, రాళ్లు సహా ఇతర సమస్యల బారిన పడుతున్నారు. దీంతో, కిడ్నీ సమస్యలు రాకుండా ఉండేలా కొన్ని సూచనలు వైద్యులు చేస్తున్నారు. మూత్ర పిండాల వ్యాధి నరాలు, ఇతర అవయవాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది చివరికి గుండె జబ్బులు, స్ట్రోక్, రక్తహీనతకు దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగినంత నీరు తాగటం చాలా ముఖ్యం. హైడ్రేట్ గా ఉండటం మూత్రాన్ని పలుచగా ఉండటంతో పాటుగా రాళ్ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని వివరించారు. కనీసం ప్రతిరోజూ 8 నుంచి 10 గ్లాసుల నీరు తాగాలని సూచిస్తున్నారు. తాజా పండ్లు, తాజా కూరగాయలు, తృణధాన్యాలు, తక్కువ కొవ్వు లేదా కొవ్వు రహిత పాల ఉత్పత్తులు కిడ్నీ ఆరోగ్యా న్ని పెంచుతాయి. అధిక సోడియం, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కొవ్వులు అధికంగా ఉన్న పదార్థా లకు దూరంగా ఉండాలిని హెచ్చరిస్తున్నారు. రక్తపోటు నియంత్రణ లో లేకపోతే కిడ్నీలోని రక్త నాళాల మీద ఒత్తిడి పెరుగుతుంది. మూత్ర పిండాల ఆరోగ్యానికి వ్యాయామం ఉపకరిస్తుంది. రక్తంలో మోతాదు మించిన షుగర్ లెవల్స్ ఉండటం వల్ల దీర్ఘకాలంలో మూత్రపిండాలను దెబ్ బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం వల్ల మూత్ రపిండాల వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. నాన్ స్టెరాయిడల్ యాంటీ ఇన్?ఫ్లమేటరీ డ్రగ్స్ వంటి కొన్ని నొప్పి నివారణ మందులు అధిక మోతాదులో లేదా దీర్ఘకాలంగా ఉపయోగించినప్పుడు కిడ్నీలకు హాని కలిగించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ధూమపానం రక్తనాళాలను దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజువారీ అలవాట్లను క్రమం తప్పకుండా పాటించడం వల్ల మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.






# ముంబై టు హైదరాబాద్.. ఆ మూవీ కోసం టీమ్ ఆగయా!



టాలీవుడ్ సినిమాలకు సంబంధించి ఎప్పటికప్పుడు నెట్టింట పలు వార్తలు వైరల్ అవుతూనే ఉంటాయి. మూవీల అప్డేట్లు, రిలీజ్ డేట్స్ పై రూమర్స్ సహా అనేక విషయాలపై ఊహాగానాలు చక్కర్లు కొడుతుంటాయి. దాదాపు ప్రతిసారి అవి నిజమవుతూనే ఉంటాయి. ముందు వార్తలు.. ఆ తర్వాత అవే నిజాలుగా మారడం తెలిసిన విషయమే. అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతోంది. పాన్ ఇండియా హీరో నటిస్తున్న పాన్ ఇండియా ఫన్ మూవీ కోసం ముంబై నుంచి ఓ టీమ్ వస్తుందని సమాచారం. సదరు మూవీ ట్రైలర్ ను కట్ చేయడానికి హైదరాబాద్ కు నేడు చేరుకుంటుందని సినీ వర్గాలతోపాటు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు ఆ టీమ్ ఏ సినిమా కోసమోనని అంతా మాట్లాడుకుంటున్నారు. అయితే పాన్ ఇండియా ఫన్ మూవీ అన్నారు కాబట్టి.. అది రాజాసాబ్ అయ్యి ఉండొచ్చని గెస్ చేస్తున్నారు సినీ ప్రియులు, నెటిజన్లు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లీడ్ రోల్ లో స్టార్ డైరెక్టర్ మారుతి.. హారర్ కామెడీ ఎంటర్టైనర్ గా ఆ మూవీని తెరకెక్కిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఆ సినిమా షూటింగ్ రీసెంట్ గా మళ్లీ మొదలైంది. టాలీవుడ్ కార్మికుల సమ్మె వల్ల కొన్ని రోజులపాటు బ్రేక్ పడగా.. ఇప్పుడు మళ్లీ ఊపందుకుంది. హైదరాబాద్ లో ఇప్పుడు ప్రభాస్ తో పాటు పలువురు యాక్టర్స్ పై మేకర్స్ కీలకమైన సీన్స్ ను షూట్ చేస్తున్నారని సమాచారం. ఆ తర్వాత వచ్చే నెలలో మూవీ టీమ్ కేరళ వెళ్లనుందని.. అక్కడ ప్రభాస్ ఇంట్రడక్షన్ సాంగ్ ను చిత్రీకరించనున్నారని సినీ వర్గాల సమాచారం. మరో రెండు పాటల షూట్ కోసం విదేశాలకు వెళ్లనుండగా ఆ షెడ్యూల్ తో షూటింగ్ కు మేకర్స్ గుమ్మడికాయ కొట్టనున్నారని తెలుస్తోంది. ఏదేమైనా జెట్ స్పీడ్ లో షూటింగ్ ను పూర్తి చేస్తారని టాక్. అయితే డిసెంబర్ 5న సినిమా రిలీజ్ కానుందని ఇప్పటికే మేకర్స్ ప్రకటించినా.. సంక్రాంతికి వాయిదా పడుతుందని టాక్ వినిపిస్తోంది. నిర్మాత విశ్వప్రసాద్ కూడా పరోక్షంగా అదే తెలిపారు. దీంతో ప్రభాస్.. సంక్రాంతి రేసులో దిగుతారని అనుకుంటున్నారు. మరి ముంబై నుంచి హైదరాబాద్ వస్తున్న టీమ్.. రాజాసాబ్ కోసమా లేక వేరే మూవీ కోసమా అన్నది తెలియాల్సి ఉంది.



# తారక్ నెక్స్ట్ మూవీకి బ్రేక్ పడిందా?



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ రీసెంట్ గా బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. బీ టౌన్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి వార్-2 మూవీలో కీలక పాత్ర పోషించారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఆ సినిమాలో విక్రమ్ గా కనిపించారు. ఆదిత్య చోప్రా నిర్మించిన ఆ మూవీలో తన నటనతో మెప్పించారు. కానీ ప్రముఖ యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ లో భాగంగా బ్లాక్ బస్టర్ హిట్ వార్ మూవీకి సీక్వెల్ గా వచ్చిన వార్-2తో అనుకున్నంత స్థాయిలో హిట్ మాత్రం అందుకోలేకపోయారు. బాలీవుడ్ డెబ్యూ మూవీతో అనుకోకుండా కంగుతిన్నారు. దీంతో జూనియర్ ఎన్టీఆర్ ఒకటి అనుకుంటే మరొకటి జరిగిందని అంతా అభిప్రాయపడ్డారు. అయితే వార్-2 రిలీజ్ కు ముందు తారక్ బాలీవుడ్ కెరీర్ పై అనేక వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. యష్ రాజ్ ఫిల్మ్స్ తో వార్-2 తర్వాత మరో మూవీ కూడా చేయనున్నారని టాక్ వినిపించింది. అందులో సోలో హీరోగా నటిస్తారని ప్రచారం జరిగింది. భారీ బడ్జెట్ తో ఆ సినిమాను యష్ సంస్థ నిర్మించనుందని టాక్ వచ్చింది. అదే సమయంలో యష్ రాజ్ ఫిల్మ్స్ తో కాకుండా సోలోగా బాలీవుడ్ లో ఇంకో సినిమా కూడా జూనియర్ ఎన్టీఆర్ చేయనున్నారని గుసగుసలు వినిపించాయి. త్వరలో అఫీషియల్ గా అనౌన్స్మెంట్ రానుందని ప్రచారం జరిగింది. కానీ వార్-2 రిజల్ట్ తర్వాత పరిస్థితుల్లో ఛేంజ్ వచ్చిందని ఇప్పుడు బీటౌన్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఫస్ట్ షో నుంచే మిక్స్ డ్ టాక్ అందుకున్న వార్-2.. నష్టాలు మూటగట్టుకోనుందని తెలుస్తోంది. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ లో కాస్ట్లీ మిస్ ఫైర్ అవుతుందని సమాచారం. నష్టాలు వస్తాయని అంచనాలు వస్తున్నాయి. అయితే ఇప్పుడు తారక్ సోలో హీరోగా నటించే బాలీవుడ్ ప్రాజెక్ట్ హోల్డ్ లోకి వెళ్లిందని ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. వార్-2 ఫుల్ రన్ తర్వాత సినిమాపై నిర్ణయానికి రావొచ్చని టాక్ వినిపిస్తోంది. అయితే తారక్ అలా డిసైడ్ అయ్యారా.. లేక మేకర్సా అనేది తెలియాల్సి ఉంది. అదే సమయంలో ఎన్టీఆర్ చేతిలో అనేక భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. కొన్నేళ్లపాటు ఆయనకు తీరిక దొరకడం కష్టమే. కాబట్టి బాలీవుడ్ సోలో మూవీని తారక్ చేస్తారో లేదో అంతా వేచి చూడాలి.

# 2025ని గ్రాండ్ గా ముగించేది ఆ ఇద్దరేనా?

అప్పుడే ఎనిమిది నెలలు పూర్తయింది. మరో నాలుగు నెలల్లో కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టేస్తాం. మరి 2025ని గ్రాండ్ గా ముగించే టాలీవుడ్ హీరోలు ఎంత మంది అంటే? ఇద్దరు స్టార్లు మాత్రమే ప్రముఖంగా కనిపిస్తున్నారు. చెప్పుకోవడానికి చాలా మంది స్టార్లు ఉన్నారు? కానీ ఆ ఇద్దరు హీరోలపై మాత్రమే భారీ అంచనాలున్నాయి. వారిద్దరు ఎవరంటే నటసింహ బాలకష్ణ...పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాత్రమే. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే.. బాలకృష్ణ



కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య 'అఖండ 2' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఒకే రోజు రెండు సినిమాలు: బాలయ్య నుంచి రిలీజ్ అవుతున్న తొలి పాన్ ఇండియా చిత్రమిది. అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. అన్ని పనులు పూర్తి చేసుకుని సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. సరిగ్గా ఇదే రోజున పవన్ కళ్యాణ్ కథానా యకుడిగా సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'ఓజీ' కూడా రిలీజ్ తేదీగా లాక్ అయింది. గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉ న్నాయి. పాన్ ఇండియాలో భారీ ఎత్తున రిలీజ్ అవుతున్న చిత్రమిది. ఈ రెండు సినిమాలు ఒకే రోజు బాక్సాఫీస్ వద్ద పోటీకి దిగడం విశేషం. ట వాళ్లతో పాటు వీళ్లు: దీంతో ఈ రెండు చిత్రాల్లో ఏ హీరోది పై చేయి అవుతుంది? అన్న దానిపై ఇప్పటికే జోరుగా చర్చలు జరుగు తున్నాయి. ఇండస్ట్రీ కూడా ఈ రెండు సినిమాలపై చాలా ఆశలే పెట్టుకుంది. అసలే ఈ ఏడాది సరైన హిట్లు బాక్సాఫీస్ వద్ద నమోదు కానీ సంగతి తెలిసిందే. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయన సినిమా లన్నీ చతికిల పడినవే. దీంతో 'అఖండ-2', 'ఓజీ'లపై అంచనాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వీటితో పాటు మరికొన్ని చిత్రాలున్నా వాటిపై పెద్దగా బజ్ లేదు. సెప్టెంబర్ టూ డిసెంబర్ మధ్య రవితేజ సహా పలువురు హీరోలు క్యూలో ఉన్నారు. సీనియర్ల కంటే జూనియర్ బెటర్ గా: కానీ వీళ్లందరికంటే ఉత్తమ స్థానంలో యంగ్ హీరో తేజ సజ్జా కనిపిస్తున్నాడు. 'మిరాయ్' తో పాన్ ఇండి యాలో రిలీజ్ లో ఉన్నాడు. 'అఖండ 2', 'ఓజీ' తర్వాత బజ్ ఉన్న చిత్రంగా 'మిరాయ్' హైలైట్ అవు తుంది. ఆ తర్వాత 'డెకాయిట్', 'ఆంధ్రా కింగ్ తాలూకా' చిత్రాలున్నాయి. అనుష్క నటిస్తోన్న లేడీ ఓరియేంటెడ్ చిత్రం 'ఘాటీ'పైనా అంచనాలు భారీగానే ఉన్నాయి. 'ఇడ్లీకడై', 'కాంతార చాప్టర్ 1' లాంటి చిత్రాలున్నా అవి రెండు పరభాషా చిత్రాలు కావడంతో తెలుగు సినిమాలకు పోటీ కాదు.

# మిరాయ్ ట్రైలర్ రెడీ.. కొత్త రిలీజ్ డేట్ ఫిక్స్!

: సూపర్ హీరో సినిమాలంటే యూత్‌కు ఎప్పుడూ ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది. ఇటీవల హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో సత్తా చాటిన తేజ సజ్జా ఇప్పుడు మరో విజువల్ వండర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అతని కొత్త సినిమా మిరాయ్ మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తుండగా, టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ స్కేల్‌లో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌ను తెలుగు మాత్రమే కాకుండా పలు భాషల్లో ఒకేసారి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా మేకర్స్ ఒక కొత్త పోస్టర్‌తో పాటు సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఆ పోస్టర్‌లో మంజు మనోజ్ "బ్లాక్ స్వోర్డ్"గా, తేజ సజ్జా "మిరాయ్" శక్తిని ధరించి, ఒకరిపై ఒకరు తలపడుతున్న స్టైల్‌లో కనిపించారు. ఈ కాన్సెప్ట్ మరింత కురియాసిటీని రేపుతోంది. ఒకే స్క్రీన్‌పై ఇద్దరు పవర్ఫుల్ యాక్టర్స్, పురాతన శక్తులను ప్రతిబింబించే రెండు విభిన్న ఆయుధాలతో ఫైట్ చేయడం చూడటానికి మాస్ ఆడియన్స్ మాత్రమే కాదు, ఫ్యామిలీ ఆడియన్స్‌కూ థ్రిల్లింగ్‌గా అనిపించబోతుందని ఇండస్ట్రీ టాక్. అంతే కాదు, ఆగస్ట్ 28న మిరాయ్ అధికారిక ట్రైలర్‌ను రిలీజ్ చేయబోతున్నట్టు యూనిట్ ప్రకటించింది. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత ఎత్తుకు చేరుతాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక సెప్టెంబర్ 12న మిరై గ్రాండ్‌గా 2ఆ, 3ఆ ఫార్మాట్లలో వరల్డ్ వైడ్ రిలీజ్ కాబోతోంది. బాక్సాఫీస్ దగ్గర భారీ కలెక్షన్లు రాబట్టడమే కాకుండా, తెలుగు సినిమాకి మరోసారి కొత్త మార్కెట్ తెరవాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. సినిమాలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

# దేవుడిని మోసం చేయలేవంటూ నటుడి భార్య పోస్టు

కోలీవుడ్ స్టార్ హీరో రవి మోహన్(జయం రవి) గత కొంత కాలంగా ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు. భార్యకు కూడా తెలియకుండా విడాకులు ప్రకటించిన ఆయన, ఆ తర్వాత తన పేరును రవి మోహన్ గా మార్చుకుని మరోసారి వార్తల్లో నిలిచారు. ఆర్తితో విడాకులు ప్రకటించాక సింగర్ కెనీషాతో కలిసి ఎక్కువగా బయట కనిపిస్తూ వస్తున్నారు రవి మోహన్. తిరుమలో కెనీషాతో రవి మోహన్ ఇప్పటికే రవి మోహన్, కెనీషా కలిసి పలుసార్లు బయట కనిపించగా, రీసెంట్ గా వారిద్దరూ కలిసి తిరుమల వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. సంప్రదాయ దుస్తుల్లో దర్శనానికి వెళ్లిన వారి ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆర్తితో విడాకుల వివాదం కొనసాగుతుండగానే కెనీషాతో కలిసి రవి మోహన్ పదే పదే పబ్లిక్ కనిపించడం, పెళ్లిళ్లకు, పలు పార్టీలకు, గుడికి కూడా కలిసి వెళ్తుండటం చర్చనీయాంశంగా మారుతుంది. దేవుడిని మోసం చేయలేవు ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే ఆర్తి రీసెంట్ గా తన సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ చేశారు. నువ్వు ఇతరులను మోసం చేయొచ్చు, నిన్ను నువ్వు మోసం చేసుకోవచ్చు, కానీ దేవుడిని మోసం చేయలేవంటూ ఇన్‌స్టా స్టోరీలో పోస్ట్ పెట్టడంతో ఈ పోస్ట్ జయం రవి-కెనీషా తిరుమల టూర్ ను ఉద్దేశిస్తూ పెట్టిందే అని అందరూ భావిస్తున్నారు. నెలకు రూ.40 లక్షల భరణం డిమాండ్ గతంలో కూడా ఆర్తి పిల్లలను ఉద్దేశిస్తూ ఓ నోట్ ను షేర్ చేశారు. బెస్ట్ పేరెంట్స్ ఎప్పుడూ పిల్లల కోసమే ఆలోచిస్తారని, అమాయకులైన పిల్లల్ని అందరూ ప్రేమిస్తారని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా వారిని కాపాడుకోండి అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం రవి మోహన్, ఆర్తి విడాకుల కేసు కోర్టులో ఉండగా, భర్త నుంచి నెలకు రూ.40 లక్షల భరణం ఇప్పించాలని డిమాండ్ చేస్తూ పిటిషన్ వేశారు. కెనీషా వల్లే సమస్యలు అయితే సింగర్ కెనీషా, రవి మోహన్ ప్రేమలో ఉన్నారని కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. అసలు కెనీషా వల్లే తమ వైవాహిక జీవితంలో సమస్యలొచ్చాయని, ఆమె రాకముందు తమ లైఫ్ చాలా బావుందని ఆర్తి ఆరోపణలు చేశారు. కానీ రీసెంట్ గా తాను ఆర్తితో కలిసి ఉండలేనని రవి మోహన్ కోర్టుకు వివరించగా, ఆమె తన భర్త నుంచి భరణం కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**